సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం | 20 మే 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 207
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ హష్టమి రా.12.14, ధనిష్ఠ మ.3.33 వర్జ్యం రా.10.32 నుంచి 12.06 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.08 నుంచి 8.58 వరకు తిరిగి రా.10.48 నుంచి 11.33 వరకు

# తక్షణమే దేశాన్ని వీడండి

● శ్రీలంక పౌరుని పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు ● గతంలో ఎల్‌టిటిఈతో సంబంధాలున్నాయనే అనుమానంతో పిటిషనర్ అరెస్టు ● తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ తాజా పిటిషన్ ● విచారణ జరిపిన న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం

*ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి ఈ దేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం తో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్ను అరెస్టు చేశారు.*

వివరాలు-6లో



## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు




5లో

● ఐటీ కంపెనీల ఎఫెక్ట్ ● అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు ● 271 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 85.40

## వాణిజ్య సమస్యలు పరిష్కరిస్తాం



6లో

● బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం వెల్లడి ● ఇప్పటికే బంగ్లాదేశ్ దిగుమతులపై భారత్ ఆంక్షలు ● ఇరుదేశాల మధ్య చర్చలు కోరుకుంటున్నామన్న బంగ్లా వాణిజ్య సలహాదారు

# జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు



2లో


*జూన్ 12 తరువాత ఎప్పుడైనా రాష్ట్రంలో ఆకస్మిక తనిఖీలు మొదలు పెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సోమ వారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు.*

● ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే ● ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి ● దీపం లబ్దిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ● డాటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి ● ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

## పాక్ టార్గెట్‌లో గోల్డెన్ టెంపుల్

● గీత కూడా పడనివ్వని భారత ఆర్మీ ● ఆపరేషన్ సిందూర్ అనంతరం అక్కసుతో టార్గెట్ ● పాక్ డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించగా.. తిప్పికొట్టిన భారత్

*ఆపరేషన్ సిందూర్‌ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే.*



6లో

## హజ్ యాత్రికులకు ప్రభుత్వ ఏర్పాట్లు

2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధం

● యాజమాన్యానికి కాంగ్రెస్ పార్టీ అల్టిమేటం ● 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి ● లేకుంటే ఈ నెల 21 నుంచి స్టీల్ ప్లాంట్ ఎదుటే షర్మిలా రెడ్డి ఆమరణ దీక్ష

2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# తలసీమియా వ్యాధిపై అవగాహన కల్పించాలి

● వ్యాధిగ్రస్తులను ప్రాథమికంగా గుర్తించి చికిత్స అందజేత ● రాష్ట్రంలో 2,100 మంది తలసేమియా పేషెంట్లు ● తలసీమియా, సికిల్ సెల్, అనీమియాలకు ప్రభుత్వం ఉచితంగా స్క్రీనింగ్ ● రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

*తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు జన్యుపరంగా వచ్చేవని, వీటిపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.*



2లో

## ఆ నలుగురిని కస్టడికి ఇవ్వండి




ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులు నలుగురిని కస్టడీకి ఇవ్వాలని విజయవాడ కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, ఈ కేసులో ఏ1గా ఉన్న కశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్‌గా ఉన్న బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరారు.

వివరాలు-2లో


## మనమిత్రను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి



3లో

● అన్ని సేవలూ ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందించాలి ● ఆర్టీజీఎస్‌లో డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం కావాలి ● గ్రామాల్లో పారిశుధ్యం మరింత మెరుగుపడాలి ● అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాలు

## అంతా ఇంతే!




ముందుగా చెబితే ఆహ్వానం బ్యానర్లు కడతామంటున్నారు సార్

## మౌనం విపత్కరం

జైశంకర్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు



● పాక్‌పై దాడికి ముందే ఆ దేశానికి సమాచారం ఇవ్వడం నేరం ● ఈ పని చేసిన విషయాన్ని విదేశాంగ మంత్రి బహిరంగంగానే అంగీకరించారు ● ఫలితంగా ఎన్ని విమానాలను భారత్ కోల్పోయిందని రాహుల్ డిమాండ్ ● మంత్రి వ్యాఖ్యలను రాహుల్ వక్రీకరించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండన

వివరాలు-6లో

## విద్యాలయాలకు నూతన భవనాలు, అదనపు వసతులు

● రూ.5.78 కోట్లతో పలు అభివృద్ధి పనులు ● పేదల విద్యకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది ● విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్ సర్కార్ ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



3లో

పేదల విద్యకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో సోమవారం పర్యటించిన మంత్రి., మాచర్ల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.

## ఇరిగేషన్ మరమ్మత్తులకు రూ.344 కోట్లు

● 10 లక్షలలోపు పనులు సాగునీటి సంఘాలు చేపట్టవచ్చు ● మే నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి ● ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి నిమ్మల

*ఈనెలాఖరు నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ మరియు మరమ్మతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ 344 కోట్లు విడదల చేశారని, ఆనిధులను సద్వినియోగం చేసుకుంటూ పనులు వెంటనే మొదలుపెట్టాలని అన్నారు. ఓ అండ్ ఎం పనులపై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.*



2లో

## నోటికొచ్చినట్టు మాట్లాడి మొసలి కన్నీళ్లా



6లో

● కల్నల్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రికి సుప్రీం చీవాట్లు ● మంత్రి క్షమాపణలను తాము అంగీకరించలేమన్న ధర్మాసనం ● మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోంది అని ఆగ్రహం ● ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరపాలని ఆదేశం



# వేమిరెడ్డి మైనింగ్ దోపిడీ రూ. 1000 కోట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నెల్లూరు జిల్లాలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని చంద్రబాబు మైనింగ్ మాఫియాను పెంచి పోషిస్తున్నారని మాజీ మంత్రి, వైయస్సార్సీపీ పీఏసీ మెంబర్ పాలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ మాఫియా కారణంగా నెల్లూరులో మైనింగ్ నిలిచిపోయి వేలాది కుటుంబాలు ఉపాధి లేక అల్లాడిపోతున్నాయి. నెల్లూరు జిల్లాలో దాదాపు 180 మైన్లు ఉంటే అందులో కేవలం 25 నుంచి 30 మాత్రమే నడుస్తున్నాయి. అది కూడా ఫైన్లు వేసిన మైన్స్ ఓపెన్ చేసి, మైనింగ్ చేస్తున్నారు. ఎటువంటి జరిమానాలు లేకపోయినా అనేక క్వారీలు ఇంకా మూతపడే ఉన్నాయి. దీనికి కారణం ఆయా క్వారీ యజమానులు ఎంపీ వేమిరెడ్డ మైనింగ్ మాఫియాను అంగీకరించకపోవడమేనని అనీల్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. మైనింగ్ మాఫియాపై గతంలోనే అన్ని అధారాలతో సహ మీడియా ముందు చూపించడం జరిగింది. వీటిపై వారం రోజుల్లో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరినా, ఇప్పటి వరకు ఎటువంటి స్పందనా లేదు. వేమిరెడ్డి చేస్తున్న మైనింగ్ మాఫియాపై మాట్లాడితే ఆయన కంపెనీ పెట్టుకోవడం తప్పా అంటూ టీడీపీ నాయకుడు బీదా రవిచంద్రయాదవ్ వత్తాసుగా మాట్లాడారు. తాను తప్ప ఇంకెవరూ మైనింగ్ వ్యాపారాలు చేసుకోకూడదన్న ఎంపీ దురాశ కారణంగా నెల్లూరు జిల్లాలో దాదాపు 10 వేల మంది ఉపాధి కోల్పోతున్నా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించక పోవడం దుర్మార్గం కాదా? 260 మందికి పైగా క్వార్ట్జ్ ఎగుమతిదారులుంటే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన కంపెనీ ఒక్కటే వ్యాపారం చేయడం వెనుక మతలబు ఏంటని అడుగుతుంటే సమాధానం లేదు. ఎవరైనా ఎక్స్‌పోర్ట్ చేసుకుందామని పోతే వారిని బెదిరిస్తున్నారు. రూ.7 కోట్లు ఫైన్లున్న భరత్ బాబు చౌదరి, 30 వేల టన్నులు అక్రమ మైనింగ్ చేశాడని మాల్యాద్రి నాయుడు మీద ఈ ప్రభుత్వం రూ. 3 కోట్లు ఫైన్ వేసింది. ఇలాంటి వ్యక్తులతో మేము సంతోషంగా మైనింగ్ చేసుకుంటున్నామని మాట్లాడించడం హాస్యాస్పదం. ఈ మైన్లన్నీ ఓపెన్ చేస్తే ప్రభుత్వానికి రూ. 400 నుంచి రూ. 500 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. ఎంపీ మైనింగ్ అక్రమాలపై నేను ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడిన తర్వాత కొంతమందిని పిలిపించుకుని మాట్లాడుకున్నారని తెలిసింది. లోకల్ మైన్లన్నీ ఎంపీ కంపెనీకి చేయాలట. ఎక్స్‌పోర్టర్ చైనా కంపెనీకి అమ్ముకుంటామని వాళ్లతో చెప్పారు. ఇదంతా నిబంధనలకు విరుద్ధమైంది. ఇదే జరిగితే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎంటర్ కావడం తథ్యం. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఫ్యాక్టరీ పెడతానన్నాడు. ఎప్పుడు పెడతాడు. ఎక్కడ పెడతాడో చెప్పడం లేదు.

# జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు



- ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే
- ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి
- దీపం లబ్దిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము
- డాటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సిఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జూన్ 12 తరువాత ఎప్పుడైనా రాష్ట్రంలో ఆకస్మిక తనిఖీలు మొదలు పెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ప్రతి వారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న సీఎం... రేషన్, దీపం, ఎపిఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ వంటి విధానాల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ అభిప్రాయాలపై సిఎస్, సిఎంవో సెక్రటరీలతో ముఖ్యమంత్రి చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని... అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలని సిఎం అన్నారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని... అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని సిఎం అన్నారు. దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని సిఎం అన్నారు. లబ్దిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు... అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుంది. దీపం పథకం లబ్దిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు.

**రేషన్ సరుకుల పంపిణీపై అభిప్రాయాలు :**

మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా... అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారు. రేషన్ పంపిణీలో, నాణ్యతపై ప్రజల సంతృప్తిలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. అదే విధంగా గ్యాస్ డెలివరీ సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారా... అనే అంశంలో 62 శాతం మంది లేదు అని చెప్పారు. పలు చోట్ల ఈ విషయంలో సమస్య ఉందని.... నేరుగా వారి ఖాతాల్లో ముందుగానే డబ్బులు వేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఆర్టీసీ సేవల విషయంలో ప్రయాణికుల నుంచి ఆశించన స్థాయిలో సంతృప్తి వ్యక్తం కాలేదని... ఈ విషయంలో అధికారులు మరింత ప్రభావవంతంగా పనిచేయాలని సిఎం అన్నారు. బస్టాండ్‌లలో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ విషయంలో ప్రయాణికుల నుంచి అసంతృప్తి వస్తోందని దీన్ని సరిచేసుకోవాలని సిఎం అన్నారు. తాగునీటిపై 44 శాతం, టాయిలెట్లపై 55 శాతం మంది అసంతృప్తి వెల్లడించారు. ఇక పంచాయతీ సేవల విషయానికి వచ్చేసరికి... ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి... కంపోస్ట్ తయారీ చేపడతామని సిఎం అన్నారు.

**ప్రభుత్వ సేవల్లో డాటా అనలటిక్స్ కీలకం :**

ప్రభుత్వ సేవల విషయంలో డాటా అనలటిక్స్ కీలకమని సిఎం అన్నారు. డాటా ఆధారంగా ఆయా ప్రభుత్వ శాఖల తమ పనితీరును క్షేత్ర స్థాయి నుంచి పరిశీలించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సమర్థవంతంగా విశ్లేషిస్తే ప్రభుత్వ సేవల్లో అనూహ్య మార్పులు తేవచ్చన్నారు. ఒక ప్రభుత్వ పథకం, లేదా కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతున్న సందర్భంలో వాటికి కారణాలను తెలుసుకుని దానికి అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. ప్రతి శాఖలో ఉన్నతాధికారులు ఆయా శాఖలపై వచ్చే డాటాపై అనలటిక్స్ ద్వారా సేవలను మెరుగుపరచాలని సిఎం సూచించారు.

**వాట్సాప్ గవర్నెన్స్‌లో జూన్ నాటికి 500 సేవలు :**

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయి. మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వ ప్రతిపాదిత డ్రోన్ సిటీ... ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్‌లో 300 ఎకరాల్లో ఏర్పాటు కానుంది. ఇందులో మొదటి దశ 116 ఎకరాల్లో నెలకొల్పుతున్నారు. దీనిలో 38 సంస్థలు భాగస్వాములు అయ్యేందుకు ఆసక్తి చూపించాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ సిద్ధం కాగా... టెండర్ల ప్రక్రియ జూన్ 12 నాటికి పూర్తి అవుతుంది.

# ఇరిగేషన్ పనులు, మరమ్మత్తులకు రూ.344 కోట్లు

- 10 లక్షల లోపు పనులు సాగునీటి సంఘాలు చేపట్టవచ్చు
- మే నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి
- ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి నిమ్మల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈనెలాఖరు నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ మరియు మరమ్మతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ 344 కోట్లు విడదల చేశారని, ఆనిధులను సద్వినియోగం చేసుకుంటూ పనులు వెంటనే మొదలుపెట్టాలని అన్నారు. ఓ అండ్ ఎం పనులపై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓ అండ్ ఎం పనుల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంత పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయటం ముదావహమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభానికి ముందు అంటే, నేటి నుంచి కేవలం పది పన్నెండు రోజులు మాత్రమే ఉన్నందున తక్షణం పనులను ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉందని మంత్రి సూచించారు. ఇందుకు సూపరిండెంట్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్లు నిరంతర పర్యవేక్షణ చేయటం ద్వారానే సకాలంలో పూర్తి కాగలవన్నారు. 10 లక్షలు దాటిన పనులకు ఏడు రోజుల గడువులో పూర్తి చేసే విధంగా షార్ట్ టెండర్లు పిలవాలని సూచించారు. రూ 10 లక్షల లోపు ఉన్న పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టుకోవచ్చని రామానాయుడు తెలిపారు. ఆ రకంగా ఎక్కడికి అక్కడ సాగునీటి సంఘాలను చైతన్య పరచడం ద్వారా పనులు త్వరితగతిని పూర్తయ్యేలా చైతన్య పరచాలని ఇరిగేషన్ అధికారులకు,ఎమ్మెల్యేలకు సలహా ఇచ్చారు. గత ప్రభుత్వం ఓ అండ్ ఎం పనులను గాలికి వదిలేసిందని మంత్రి విమర్శించారు. కాలువల్లో తట్ట మట్టి తీయలేదు అన్నారు. కనీస మరమ్మతులైన షట్టర్లు, డోర్లు, గేట్లకు మరమ్మతులు చేయడం మరిచిందన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదు అన్నారు.. గతంలో వందలు, వేల కోట్లు వ్యయం చేసి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు డ్రైన్స్ నిర్మిస్తే, 2019లో వచ్చిన ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో కనీస మెయింటెనెన్స్ చేయకుండా గాలికి వదిలేసిందని మంత్రి రామానాయుడు విమర్శించారు. ఫలితంగా ఆ పనులన్నీ పాడు పడే పోయే విధంగా తయారయ్యాయి అని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేసుకుంటూ ఇరిగేషన్ రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నట్టు చెప్పారు.



టెలికాన్ఫెరెన్స్లో పలు జిల్లాల ఎమ్మెల్యేలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, కడా కమిషనర్ రామసుందర్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏ మహిళకు అన్యాయం చేసినా కఠిన చర్యలు తప్పవు

- మహిళా సాధికారతే ధ్యేయంగా పనిచేస్తాము
- పాత ఫిర్యాదుల్లో అవసరమైతే జాతీయ మహిళా కమిషన్ దృష్టికి తీసుకువెళ్తాము
- సోషల్ మీడియా వేదికగా ఎవరైనా మహిళలపై అసభ్యకర పోస్ట్ లు పెడితే చర్యలు తప్పవు
- మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నూతనంగా వెబ్ సైట్ ను రూపొందించనున్నాము
- రాష్ట్ర మహిళా కమిషన్ కు పూర్వ వైభవం తెస్తాము డాక్టర్. రాయపాటి శైలజ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఏ ఒక్క మహిళకు అన్యాయం జరిగినా, వారి హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి. రాయపాటి శైలజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా శ్రీమతి. రాయపాటి శైలజ మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని తెలిపారు. గత ఐదేళ్లలో మహిళా కమిషన్‌లో ఫిర్యాదులను పట్టించుకోలేదని, పాత ఫిర్యాదుల దుమ్ముదులిపి ఫిర్యాదు చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. అవసరమైత జాతీయ మహిళా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. వల కాలంలో సోషల్ మీడియా వేదికగా మహిళలపై అసభ్య పోస్ట్ లు పెడుతున్నారని, వారు తమ తీరు మార్చుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని శ్రీమతి. రాయపాటి శైలజ హెచ్చరించారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే మహిళలపట్ల గౌరవం పెంచేలా అవగాహన సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు.

దీంతో ఖచ్చితంగా సమాజంలో మార్పు తీసుకురావచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని, సమాచారం మాకు అందిన వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. ఫిర్యాదుల కోసం తమ శాఖ ఆధ్వర్యంలో ఒక వెబ్ సైట్ రూపొందించనున్నామన్నారు. ఈ వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదులు చేయడంతో పాటు తమ ఫిర్యాదు ఏ దశలో ఉందో కూడా తెలసుకునే ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ కు పూర్వ వైభవం తీసుకువస్తామని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ మరియు వివిధ నాయకులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్ పర్సన్ శ్రీమతి. రాయపాటి శైలజ ను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, ప్రముఖ వ్యాపార, విద్యా వేత్త రాయపాటి గోపాలకృష్ణ, రమేష్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు శివ నాగమల్లేశ్వరరావు, బంధువులు, కుటుంబ సభ్యులు మరియు అభిమానులు తదితరులు అభినందించారు.

# మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యత

- పది నెలల్లో వివిధ కేసుల్లో 169 నిందితులకు కఠిన శిక్షలు
- నేరాల అదుపునకు శక్తియాప్, శక్తి టీమ్స్ ఏర్పాటు
- 254 ఈవిటీజర్లపై నిరంతర నిఘా
- డీజీపీ వెల్లడి



ఏఫీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రదాన ప్రతినిధి : గడచిన 10 నెలల్లో పోక్సో , వరకట్న హత్యలు, మహిళల హత్యలు, రేప్ మరియు గ్యాంగ్ రేప్ కేసుల్లో 169 మంది నిందితులకు న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించడం జరిగిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలపై జరిగే వ్యవస్థీకృత నేరాలను అరికట్టడానికి ఐజీ రాజకుమారి నేతృత్వంలో ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**శక్తి యాప్:**

మహిళల భద్రతకై అత్యంత అధునాతన ఫీచర్లు కలిగిన శక్తి యాప్ ఇవుడు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో యూజర్లకు అందుబాటులో ఉండటంతో పాటుగా ( ) మరియు ( ) నుండి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. శక్తి యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 1,52,16,440 మంది శక్తి యాప్ ను తమ మొబైల్ లో డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందన్నారు. అత్యవసర సహాయం కోసం () 11,60,146 మంది కాల్ చేయగా వీటిలో 34,192 తక్షణమే స్పందించవలసిన కాల్స్ గా నమోదు చేసుకొని, 3,193 లు నమోదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ యాప్ ద్వారా 242 ఫ్యామిలీ కౌన్సిలింగ్ రిక్వెస్టులు, సేఫ్ ట్రావెల్ కోసం 160, తప్పిపోయిన పిల్లల కోసం 18 మంది ఈ యాప్ ద్వారా రిపోర్టు చేయడం జరిగిందన్నారు.

**శక్తి టీమ్స్:**

మహిళల భద్రతకై రాష్ట్రవ్యాప్తంగా ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శక్తి టీమ్ లు మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మఫ్టీలో నిరంతరం పహారా కాస్తున్నాయన్నారు. మహిళలపై తరచూ నేరాలు జరిగే 900 హాట్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందన్నారు. ఈ హాట్ స్పాట్ ల మీద నిరంతరం నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యత, ఉపయోగాల గురించి అవగాహన కల్పిస్తూ రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, పబ్లిక్ ప్రదేశాలు మరియు గ్రామీణ ప్రాంతాల మహిళలకు విస్తృతస్థాయిలో 12,119 అవగాహన శిబిరాలు శక్తి టీమ్స్ నిర్వహించి 17,665 ప్రాంతాలను సందర్శించడం జరిగిందన్నారు. మహిళలపై ఈవ్ టీజింగ్ కు పాల్పడే 254 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరి మీద నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల పట్ల పురుషుల్లో గౌరవభావం పెంపొందించేందుకు మార్గదర్శకాలు రూపొందించడంతో పాటుగా, స్కూళ్లు కాలేజీల స్థాయి నుండే జండర్ సెన్సిటివిటీపై అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలపై జరిగే హింస, లైంగిక దాడులు, వేధింపులకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటుగా మహిళా సాధికారితకు పెద్దపేట వేయాలన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం

# ప్రాణత్యాగానికైనా సిద్ధం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమని పీసీసీ చైర్ పర్సన్ –షర్మిల రెడ్డి తెలిపారు. తొలగించిన 2 వేల మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని,లేకుంటే ఈ నెల 21 నుంచి ప్లాంట్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆమె హెచ్చరించారు. యాజమాన్యం నిరంకుశ ధోరణిని అవలంభిస్తుందని ఆమె ఆరోపించారు. డిమాండ్ల సాధనపై కార్మికులు సమ్మె బాట పడుతుంటే యాజమాన్యం కనీసం దిద్దుబాటు చర్యలకు దిగలేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న కనికరం లేదన్నారు. దిక్కున్న చోట చెప్పుకోండనే తీరున యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట గొట్టిన యాజమాన్యం, మరో 3 వేల మందిని రోడ్డున పడేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమని చెప్పారు. అన్యాయాన్ని ప్రశ్నించిన కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి అల్టిమేటం ఇస్తున్నామని చెప్పారు. తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. 2021 జనవరిలో తీసుకున్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. – స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేస్తున్నట్లు ప్రకటన చేయాలన్నారు. లేకుంటే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా ఈ నెల 21 నుంచి స్టీల్ ప్లాంట్ బయటే ఆమరణ దీక్ష కు దిగుతామని హెచ్చిరించారు.

# సర్పంచులతోనే ఉపాధి నిధుల చెల్లింపులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఉపాధి నిధులను గ్రామ సర్పంచుల ఆధ్వర్యాన చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆర్థిక వికేంద్రీకరణ విభాగం డైరెక్టర్ రామ్ ప్రతాప్ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఎపి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల కోసం మెటీరియల్ సప్లైదారులకు చెల్లించే నిధులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఒ) ద్వారా చెల్లించే విధానం 2021లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఈ విధానం సరికాదని కేంద్ర మంత్రిత్వశాఖ పేర్కొంది.

# ఆ నలుగురిని కస్టడికి ఇవ్వండి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులు నలుగురిని కస్టడీకి ఇవ్వాలని విజయవాడ కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, ఈ కేసులో ఏ1గా ఉన్న కశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్‌గా ఉన్న బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరారు. వీరు నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని సిట్ బృందం పేర్కొంది. మద్యం ముడుపులు, కమిషన్ వ్యవహారంలో ఈ నలుగురికి తెలిసి కొన్ని విషయాలు జరిగాయని.. అందువల్లే నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అప్పుడు మాత్రమే ఈ కేసు తదనంతర దర్యాప్తుకు అవకాశం ఉంటుందని తెలిపింది. సిట్ పిటిషన్‌పై రేవు (మంగళవారం) విచారణ జరిగే అవకాశం ఉంది. మరోవైపు రాజ్‌కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజయవాడ కోర్టులో మూడు రోజుల క్రితం పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై ఈరోజు ఏసీబీ కోర్టు విచారణకు రాగా.. కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు తమకు అనుమతి ఇవ్వాలని ఈడీ తరవు న్యాయవాదులు కోరారు. విచారణను ఏసీబీ కోర్టు రేపటికి (మంగళవారం) వాయిదా వేసింది. ఇదే సమయంలో నలుగురు కీలక నిందితుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు రేవు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఆసక్తికరంగా మారింది. మరోవైపు లిక్కర్ స్కాం కేసులో ఏ33గా ఉన్న గోవిందప్పను వారం రోజుల పాటు కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. అలాగే లిక్కర్ కేసులో ఏ30 పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌పై సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. దిలీప్‌కు బెయిల్ మంజూరు చేస్తే విచారణకు విఘాతం కలుగుతుందంటూ పేర్కొన్నారు. ఈ కేసులో దిలీప్ ద్వారా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మొత్తం వ్యవహారం నడిపించారని సిట్ అధికారులు తెలిపారు.

# హజ్ యాత్రికులకు ప్రభుత్వ ఏర్పాట్లు



అమరావతి మే 19 : ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్ర –2025 కు బయలుదేరే యాత్రికులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పగడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.హైదరాబాద్ ఎంబార్కేషన్ సెంటర్ నుంచి రెండవ విడతలో 906 మంది ఏపీ ప్రయాణికులు సోమ, మంగళవారాల్లో మూడు విమానాలలో హజ్ యాత్రకు జెడ్డాకు వెళ్తున్నారు. హైదరాబాదులోని లకడికపూల్ సెంటర్లో ఉన్న షా ఫంక్షన్ ప్లాజాలో ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమాన్ని మైనారిటీ మంత్రిత్వ శాఖ, హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.రెండవ విడత యాత్రకు బయలుదేరి వెళ్లే యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ మంత్రిత్వ శాఖ సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష,హజ్ కమిటీ సభ్యులు, తదితరులు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది పవిత్ర హజ్ యాత్రకు మొత్తం 1630 మంది యాత్రికులు వెళ్లడం జరుగుతున్నదని అన్నారు. ఇందులో 1170 మంది హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి, 451 మంది బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రం నుంచి, మిగిలిన 9 మంది ఇతర ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరడం జరుగుతున్నదని వెల్లడించారు.ఈనెల 19,20 వ తేదీలు సోమ,మంగళ వారాలలో మూడు విమానాల్లో మొత్తం 818 మంది హజ్ యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ కు వెళ్తున్నట్లు తెలిపారు.మరో 88 మంది యాత్రికులు ఈనెల 27 వ తేదీ చివరి విమానంలో హజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ నుంచి కేవలం 72 మంది యాత్రికులు మాత్రమే తమ ఆప్షన్ ఇవ్వడం కారణంగా, సాంకేతిక కారణాల వలన, భారత విమానయాన శాఖ ద్వారా స్పెషల్ చార్టర్ ఫ్లైట్ వసతి కల్పించలేని పరిస్థితితులలో, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, ముంబై ఆ 72 మంది యాత్రికులను హైదరాబాద్ ఎంబార్కేషన్ నుండి బయలుదేరుటకు అనుమతించడం జరిగిందని పేర్కొన్నారు. గత నెలలో మొదటి విడతలో హజ్ యాత్రకు ఏపీ నుంచి 724 మంది యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుండి పవిత్ర మక్కా, మదీనా పుణ్య క్షేత్రాలకు వెళ్లడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సురక్షితంగా, క్షేమంగా వారంతా చేరడం జరిగిందని మిగిలిన యాత్రికులకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



## కష్టపడిన ప్రతి ఒక్కరికీ పదవులు వస్తాయి : మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి మన్నూరు సుగుణమ్మ ప్రమాణ స్వీకార వేడుకలు విజయవాడ లోని ఐలాపురం హోటల్ లో ఏర్పాటు చేశారు.. ఈ వేడుకల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాము పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందనడానికి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేటీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సుగుణమ్మ ఉదాహరణ అని అన్నారు... సుగుణమ్మ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని సభా వేదికగా పంచుకుంటున్నానన్నారు. కూటమి పొత్తులో భాగంగా సీటు కోల్పోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించడంలో సుగుణమ్మ అత్యంత కీలకంగా వ్యవహరించారన్నారు. గతంలో శాసనసభ్యులుగా తిరుపతి ప్రజలకు సేవలు అందించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు.. రాష్ట్రాన్ని పచ్చదనంగా మార్చేందుకు సుగుణమ్మ చర్యలు తీసుకోవాలన్నారు.. ఆమె పర్యవేక్షణలో పరిశుభ్రత, పచ్చదనంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సన్మాన వేడుకలో మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పదవి ఇచ్చి నాకు గురుతర బాధ్యతను అప్పగించారన్నారు. నాకిచ్చిన పదవి కి సంపూర్ణ న్యాయం చేసేందుకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతి ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. రాజధాని అమరావతి ని పచ్చదనం తో నింపేందుకు తన వంతు కష్టపడి పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని కాపాడుకుని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని కాపాడుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. నన్ను ప్రత్యేకంగా గుర్తించి ఈ పదవి ఇచ్చి మన అందరికీ సీఎం చంద్రబాబు నాయుడు గౌరవాన్ని కల్గించారన్నారు. సుందర, వికసిత్ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. నాకిచ్చిన ఈ బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చుతానన్నారు.

# మనమిత్రను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● అన్ని సేవలూ ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందించాలి ● ఆర్టీజీఎస్‌లో డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం కావాలి
● గ్రామాల్లో పారిశుధ్యం మరింత మెరుగుపడాలి ● అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి, ప్రభుత్వ సేవలన్నీ వారు మనమిత్రలో పొందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఆయన సోమవారం ఆర్టీజీఎస్ కార్యకలాపాలపైన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ సేవల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 12వ తేదీలోపు మనమిత్ర ద్వారా ప్రజలకు 500 రకాల సేవలు ఇచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. ప్రజలు ఎవ్వరూ కూడా తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగనవసం లేకుండా అన్ని సేవలు మనమిత్ర ద్వారా పొందేలా చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ఆ దిశగా మనమిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు. ఆర్టీజీఎస్‌లో డేటా అనుసంధాన ప్రక్రియ కూడా లక్ష్యాల మేరకు పూర్తయ్యేలా చూడాలన్నారు. డేటా అనుసంధానంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేలా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని ఆయా శాఖలకు అందించడానికి వీలవుతుందన్నారు. పంచాయతీరాజ్ విభాగాధికారులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, చెత్తతొలగింపు పనుల్లో కొంత పురోగతి కనించిందని, అయితే పారిశుధ్య మరింత మెరుగుపడాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా కనిపించేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఆర్టీసీ సేవల్లో కూడా మరింత ప్రగతి సాధించాలని సూచించారు. డ్రోన్ మార్ట్ వెబ్ పోర్టల్‌ను ముఖ్యమంత్రి చేతులమీదు ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పోర్టల్‌ను రూపొందించాలని సూచించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రఖర్ జైన్ మాట్లాడుతూ ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 325 సేవలను ప్రజలకు అందిస్తున్నామని, ఈ నెలాఖరుకు 400 సేవలు అందిస్తామన్నారు. ప్రభుత్వ ఆశయంప్రకారం జూన్ 12వ తేదీకల్లా 500 సేవలు అందిస్తామన్నారు. వాట్సాప్ ద్వారా ప్రజలు డౌన్ లోడు చేసుకునే ధృవపత్రాల తనిఖీ కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీని సమర్థంగా ఉపయోగిస్తున్నామన్నారు. ఏపీసేవలో 14,269 ధృవీకరణ పత్రాలకు, మీ సేవలో



1240 ధృవీకరణ పత్రాలకు బ్లాక్ చైన్ టెక్నాలజీ అమలు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పాత సర్టిఫికెట్లను కూడా బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ధృవీకరించడం జరుగుతుందన్నారు. డేటా లేక్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్, డైరెక్టర్ కృష్ణ తేజ్, ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5.78 కోట్లతో విద్యాలయాలకు నూతన భవనాలు, అదనపు వసతులు

● పేదల విద్యకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
● విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్ సర్కార్
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



పల్నాడు: పేదల విద్యకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో సోమవారం పర్యటించిన మంత్రి., మాచర్ల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఒక్క పల్నాడు జిల్లా పరిధిలోని సుమారు రూ. 5.78 కోట్లతో విద్యాలయాలకు నూతన భవనాలు, అదనపు వసతుల కల్పన పనులకు మంత్రి గొట్టిపాటి భూమిపూజ చేశారు. ముందుగా కారంపూడిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ. 2.55 కోట్లతో ఏర్పాటు చేయనున్న అదనపు వసతుల పనులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం దుర్గిలో కేజీబీవీ అప్ గ్రేడ్ జూనియర్ కళాశాలలో రూ. 1.51 కోట్లతో నిర్మించే అదనపు భవనాలకు గొట్టిపాటి భూమి పూజ చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో రూ. 1.72 కోట్లతో నిర్మించనున్న బాలికల వసతి గృహ సముదాయానికి మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... పేదల పక్షపాతి కూటమి ప్రభుత్వమని తెలిపారు. విద్య గొప్పతనాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తున్నామని వెల్లడించారు. ఎంతో కీలకమైన విద్యా వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని విమర్శించారు. గౌరవ ఉపాధ్యాయ వృత్తిని జగన్ మోహన్ రెడ్డి ఏనాడో అవమానించారని అన్నారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపాలాగా ఉంచిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసి.., దేశంలోనే నెంబర్ 1గా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులుతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులపై అవగాహన కల్పించాలి

● వ్యాధిగ్రస్తులను ప్రాథమికంగా గుర్తించి చికిత్స అందజేత ● రాష్ట్రంలో 2,100 మంది తలసేమియా పేషెంట్లు
● తలసీమియా, సికిల్ సెల్, అనీమియాలకు ప్రభుత్వం ఉచితంగా స్క్రీనింగ్ ● మంత్రి సత్యకుమార్ యాదవ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు జన్యుపరంగా వచ్చేవని, వీటిపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుణదల హయత్ ప్లేస్ హోటల్ లో సోమవారం రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణ మరియు చికిత్సలో ఆధునిక పద్ధతులపై రెండు రోజుల శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమాన్ని నేషనల్ హెల్త్ మిషన్, హీమోఫోలియా సొసైటీ లు సంయుక్తంగా ఏర్పాటు చేశారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్ర స్థానంలో నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. రాష్ట్రంలో దాదావు 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారని, దాదావు 2,100 మంది తలసీమియాతో... ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారన్నారు. ఇది జన్యుపరంగా వారసత్వంగా వస్తున్న వ్యాధి అని, దీనికి మందులు వాడుతూనే ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. బాధితుల్ని గుర్తించి వారికి క్రమం తప్పకుండా ఉచితంగా రక్త మార్పిడిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్చ్యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నామన్నారు. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స, మందులు అందిస్తోందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు బారినపడిన వారికి నెలకు రూ. 10 వేల పెన్షన్ కూడా అందిస్తుందన్నారు. రాష్ట్రంలో 40 సంవత్సరాల లోపు ఉన్న గిరిజన ప్రాంతాల్లో ప్రజలు 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా 10 లక్షల 50 వేల మందికి ఇప్పటి వరకు స్క్రీనింగ్ చేశామన్నారు, ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని త్వరలోనే దీనిని పూర్తి చేయల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారన్నారు. 2,100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యిందన్నారు. జన్యుపరమైన సికిల్సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నామన్నారు. నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఇది కొత్త ఆవిష్కరణలకు దారితీసే విధంగా ఉపయోగపడుతుందన్నారు. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ వైద్యులకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. వైద్య సేవలు మరింత మందికి ఉచితంగా అందించడంతోపాటు లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హీమోఫీలియా మరియు తలసీమియా వ్యాధిగ్రాస్తులకు బ్లీడింగ్ అవుతుందో లేదో తెలియదని, నోడల్ ఆఫీసర్లు పేషెంట్ల పరిస్థితి, వారిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బ్లీడింగ్ ఆపడానికి అవసరమైన మందులు పేషెంట్ కు ప్రభుత్వం తరవున ఉచితంగా అందించాల్సి ఉందన్నారు. హిమోఫిలియా సోసైటీ, రెడ్క్రస్ సంస్థలు వీటిపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొచ్చి భాగస్వాములవ్వాలని కోరుతున్నామన్నారు. తలసీమియా పేషెంట్స్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి తమ సామాజిక బాధ్యతగా ఫండ్ రేజింగ్ కార్యక్రమాన్ని విజయవాడలో చేపట్టారన్నారు. ఇది వారసత్వంగా వచ్చే వ్యాధి అని దీనికి జీవితాంతం మందులు వాడాల్సి ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో మేనరికాల వల్ల సికిల్ సెల్ ఎనీమియా వచ్చే అవకాశం ఉందని, దీనిపై వారిలో అవగాహన కల్పించాలన్నారు. సికిల్ సెల్ అనీమియా తో ప్రాణాలు పోగొట్టుకోకుండా కాపాడాటం కోసం వారిని గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సికిల్ సెల్ అనీమియాతో ప్రాణాలను కోల్పోకూడదన్నారు. జీన్ ఎడిటింగ్ అనే కొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో నైపుణ్యం ఉన్న ప్రొఫెసర్లు ఉన్నారని ఎవరికీ తీసిపోని విధంగా తమ సేవలను పేద పేషెంట్ల కోసం వారు వినియోగించాలన్నారు. ముందుగా వ్యాధులపై అవగాహన కోసం ప్రచురించిన పోస్టర్స్ ను మంత్రి రిలీజ్ చేశారు.

కార్యక్రమంలో ఏపీశాక్స్ ఏపీడీ (ఇన్ చార్జ్) డాక్లర్. కామేశ్వర ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్. ప్రసన్న, స్టేట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్. దేవి, హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ ఎన్వీఎస్వీ ప్రసాద్, సికిల్ సెల్ ఎనీమియా నోడల్ ఆఫీసర్లు, 5 ఐసిహెచ్చ్యస్ సెంటర్ల నోడల్ ఆఫీసర్లు, డాక్టర్. రామచంద్రరాజు, డాక్టర్. వైడీ రామారావు, వైద్యులు, తదితరలు పాల్గొన్నారు.

## విజయనగరంలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు

● అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్ భారీ కుట్ర
● బాంబు పేలుళ్లకు ఏర్పాట్లు ● ముందుగానే గుర్తించిన పోలీసులు ● రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఓవైవు కశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నుంచి కోలుకోకముందే భారత్ లో మరో కల్లోలం రేపేందుకు అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్ భారీ కుట్ర చేసింది. తెలుగు రాష్ట్రాల కేంద్రంగా జరిగిందని భావిస్తున్న ఈ కుట్రను పోలీసులు ఛేదించారు. ఏపీలోని విజయనగరం జిల్లాలో ఇద్దరు అనుమానిత తీవ్రవాదుల్ని అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరు పర్చి రిమాండ్ కు పంపేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయనగరం జిల్లాకు చెందిన సిరాజ్, సమీర్ అనే అనుమానిత తీవ్రవాదులు కర్నాటక, మహారాష్ట్రకు చెందిన నలుగురు యువకులు కలిసి మొత్తం ఆరుగురు ఇన్ స్టా లో గ్రూప్ తయారు చేసుకుని సమాచారం పంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ ముఠా మూడు రోజుల పాటు హైదరాబాద్ లోనే ఉంటూ ఉగ్ర కుట్రకు ప్లాన్ చేసినట్లు సమాచారం. సౌదీలో ఉన్న ఐసిస్ హ్యాండ్లర్ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం వీరు బాంబులు కూడా తయారు చేసినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

మొత్తం ఆరుగురిలో ఇద్దరికి బాంబులు తయారు చేసేలా, మిగతా నలుగురికి బాంబులు ఎక్కడెక్కడ పెట్టాలో సౌదీ నుంచి ఐసిస్ హ్యాండ్లర్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. వీటి ప్రకారం సిరాజ్, సమీర్ అనే ఇద్దరు యువకులు విజయనగరం జిల్లాలో బాంబులు తయారు చేసి వాటిని రంపచోడవరంలోని అటవీ ప్రాంతంలో పరీక్షలు కూడా చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ బాంబుల్ని పేలుళ్లకు వాడకముందే పోలీసులు గుర్తించి వీరిని అరెస్టు చేసినట్లు సమాచారం. వీరిని కోర్టులో హాజరుపర్చాక మరిన్ని విషయాలు బయటపడే అవకాశముంది.

# సిట్ విచారణతో వైసీపీ నేతలకు తడిసిపోతుంది

● అందుకే ప్రజలను మభ్యపెట్టేందుకు పుంకాను పుంకాలు అబద్ధాలు రాస్తున్నారు
● అవినీతికి పాల్పడిన ఏ స్థాయి వ్యక్తులను కూడా చట్టం క్షమించదు ● పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సిట్ విచారణతో వైసీపీ నేతలకు తడిసిపోతుందని.. అందుకే వుంకాను వుంకాలు అబద్ధాలు రాస్తూ.. ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని.. దుబాయిలో సిట్ కూర్చుంటే ఇక్కడ అందరూ స్టాండేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వర్ల రామయ్య మాట్లాడుతూ..సిట్ దుబాయికి వెళ్లి విచారణ మొదలు పెడితే మాకొద్దు ఈ రాజకీయం అని దోపిడీదారులు పారిపోతారు. పనికిమాలిన పత్రికలో రాయడానికి కూడా ఇక ఏమీ ఉండదు. అవినీతికి పాల్పడిన ఏ స్థాయి వ్యక్తిని కూడా చట్టం క్షమించదు.. మద్యం కుంభకోణంలో సిట్ లోతుగా దర్యాప్తు చేసి దోషులందరిని శిక్షించాలి. ధనుంజయ్ రెడ్డికి సంబంధించిన ఓ మహిళ దుబాయి నుండి తరలించిన బంగారుపై దర్యాప్తు చేయాలి. జగన్ పాలనలో మన రాష్ట్రంలో భారీ లిక్కర్ స్కాం జరిగింది. నాసిరకం మద్యం అమ్మకాలతో వేలాది మంది ప్రజల ప్రాణాలు పోయాయి. లక్షలాది ప్రజలు అనారోగ్యానికి గురైనారు. లివర్ సమస్యలతో బాధపడుతున్నారు. అందుకే లిక్కర్ స్కామ్ పై కూటమి ప్రభుత్వం సిట్ వేసింది. లిక్కర్ కేసుతో వైకాపాలోని పెద్దపెద్ద తలలు భుజాలు తడుముకుంటున్నాయి. బంగారు పల్లెం, బంగారు గ్లాసు, బంగారు కంచం, బంగారు మంచం, ఆఖరికి బంగారు కమోడ్ ఉపయోగించే వ్యక్తి కూడా చట్టానికి తలొగ్గి జైల్లో చిప్పకూడు తినక తప్పలేదు. అర్థం అయ్యిందా రాజా.. రోజా.

లిక్కర్ లో రూ. 3,200 కోట్ల అవినీతి కేసుపై కూటమి ప్రభుత్వం సిట్ వేసి దర్యాప్తు చేస్తుంటే వైకాపాలోని పెద్ద పెద్ద తలలు కంగారుపడుతున్నాయి. భయపడుతున్నాయి. వాళ్ల భయానికి కారణం ఏమిటి? అవినీతి చేయకపోతే, అవినీతి సొమ్ము భుజించకపోతే, అవినీతి సొమ్ము కొట్టేయకపోతే భయం ఎందుకు ? కసిరెడ్డి నిర్ధోషి అని జగన్ రెడ్డి వాయిస్ అంటుంది. దుబాయి నుండి మారు పేరుతో వచ్చి ఇక్కడ దొరికిన వ్యక్తి ఎలా నిజాయితి పరుడు అవుతాడు? దుబాయి ఎందుకు వెళ్లారు? దుబాయి వెళ్లడం వెనక మర్మం ఏంటి? దుబాయిలో దర్యాప్తు జరిగితే అటు సిట్ దెబ్బ, ఇటు దుబాయి దెబ్బ.. అటు చెంప దెబ్బ ఇటు గోడ దెబ్బ అన్నట్లు ఉంటుంది దోపిడీదారులకు. అందుకే తన పేపర్ ను అడ్డుపెట్టుకుని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడు. నిర్ధోషులను అరెస్ట్ చేస్తే కోర్టుకు వెళ్లి నిరూపించుకోవాలి. అయితే చట్టం తెలిసి తానొక పేరుమోసిన న్యాయవాదినని చెప్పుకొంటున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు లను ఎలా అరెస్ట్ చేస్తారు, లను ఎలా అరెస్ట్ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడు. అంబటి లా చదువుకున్నాడా? లాచదువు కొన్నాడా? ఐపీఎస్ అయితే పీఎస్ ఆర్ చట్టానికి అతీతుడా? ప్రజా సొమ్ములు దిగమింగడమే కాక నీతులు మాట్లాడటం సిగ్గుమాలిన చర్య.

తానో మేధావినని, సర్వశాస్త్రాలు తనకు తెలుసునని గోడమీద పిల్లిలా ఉంటూ తన దివంగత నాయకుడి కొడుక్కి ఏదోరకంగా సాయం చేయాలని, మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలని తపనపడుతున్నాడు రాజమండ్రికి చెందిన ఓ పెద్దమనిషి. ఐపీఎస్ లు కోట్లు కోట్లు కొట్టేస్తే వదిలేయాలా? లా చదివి చట్టం తెలిసి ప్రజలను తప్పుదారి పట్టిస్తారా? ఓపెన్ రికార్డు ఉన్నా.. దోషులకు సపోర్ట్ గా మాట్లాడటం ఏంటి? నిజాలు బయటిపడి అరెస్ట్ లు అవుతుంటే ఇప్పుడు తేలుకుట్టిన దొంగల్లా ఆ ఇద్దరు కిమ్మనడంలేదు. పత్రిక చేతిలో ఉందని, ఛానల్ తనకు ఉందని వుంకానువుంకాలు తాము నిర్ధోషులమని రాసుకుంటే, చెప్పుకుంటే ప్రజలు నమ్మరు. మొట్టమొదటి అరెస్ట్ నుండి కేసుల వివరాలు, రిమాండ్ రిపోర్టు విషయాలు క్షుణ్ణంగా బయటకు వచ్చిన నేపథ్యంలో మీరు మీ పత్రికలో ఛానల్ లో ఎంత గగ్గోలు పెట్టినా వాస్తవం సిట్ దర్యాప్తులో తేలిందని.. వేలాది కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రజలంతా



నమ్ముతున్నారు.

బాహుబలి, ఆర్ ఆర్ ఆర్, పుష్ప సినిమాలకు వచ్చిన డబ్బుల కంటే ఎక్కువగా జరిగిన 90 వేల కోట్ల మద్యం వ్యాపారంలో 18 వేల కోట్లను దోచుకున్నట్లు తెలుస్తుంది. ఇది బయటకు రావాలి. ఎవరెవరు ఎంతెంత దోచుకున్నారో అంతా బయటకు తియ్యాలి. వందకోట్ల రూపాయల అవినీతికే ఢిల్లి లిక్కర్ స్కామ్ లో ముఖ్యమంత్రి ఇతర ముఖ్యనాయకులు అక్కడ అరెస్ట్ అయ్యి జైలుకెళ్లారు. మీరు రూ. 3,200 కోట్లు కొట్టేసి నిర్ధోషులమని గగ్గోలు పెట్టడంలో అర్థం ఉందా? తప్పు చేయకపోతే కోర్టులో తేల్చుకోండి అంతేకాని వుంకానువుంకాల అబద్దాలను మీ పత్రికలో రాసి ఎందుకు ప్రజలను తప్పుదారి పట్టిస్తారు? అన్ని ఆర్థిక లావాదేవీలు ఆన్ లైన్ జరగాలని ప్రధాని మంత్రి కేంద్ర ప్రభుత్వం ఆదేశిస్తే మద్యంలో మాత్రం నగదు వ్యవహారం నడపడంలో ఉన్న ఆంతర్యం ఏంటి? ఈ ఒక్కదానికి సమాధానం చెప్పే ధైర్యం మీకు ఉందా ? కసిరెడ్డిని గట్టిగా విచారిస్తే.. సినిమాలో మాఫియా తరలించినట్లు మద్యం తరలించింది బయటకు వస్తుంది. పోలీసులను కూడా వశపరుచుకొని చెక్ పోస్ట్ లనుండి మద్యాన్ని దాటించారు. గత ఐదు సంవత్సరాలు ప్రజా పరిపాలన జరగలేదు. ఒక డాన్, మాఫియా పరిపాలన జరిగింది. ఈ మద్యం స్కామ్ ఇంటర్నేషనల్ స్కాం. సిట్ విదేశాల్లో కూడా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. నాడు ప్రతి చోట అవినీతే.. నేడు చంద్రబాబు పాలనలో పారదర్శక పాలన నడుస్తుంది.

## టీటీడీలో మరో కుంభకోణం

● తులాభారం సొమ్మును అక్కడి సిబ్బంది తస్కరించారు
● బీజేపీ నేత భాను ప్రకాష్ రెడ్డి విమర్శలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని పాలక మండలి సభ్యుడు, బీజేపీ నేత భాను ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. టీటీడీని ధనార్జన క్షేత్రంగా మార్చి స్వామి వారి ఖజానాకు తూట్లు పొడిచారంటూ గత ప్రభుత్వ పాలకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని తులాభారం నగదును అక్కడ సిబ్బంది తస్కరించారని ఆయన పేర్కొన్నారు. వాటిపై విచారణ చేపట్టి కేసు నమోదు చేయాలని విజిలెన్స్ ఎస్పీని కోరినట్లు ఆయన తెలిపారు. అందుకు సంబంధించి.. తన వద్దనున్న ఆధారాలను ఎస్పీకి సైతం అందజేసినట్లు చెప్పారు. 2019 నుంచి 2024 వరకు విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

గతంలోని ఉన్నతాధికారులు, విజిలెన్స్ సిబ్బందిని సైతం విచారించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతిలో బీజేపీ నేత భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. పరకామణి దొంగతనం, కల్తీ నెయ్యి వ్యవహారంతోపాటు తాజాగా తులాభారంలో భక్తులు సమర్పించిన కానుకలను సైతం దొంగిలించారన్నారు. తులాభారంపై జరిగిన అక్రమాలను అప్పటి విజిలెన్స్ అధికారులు బయటపెట్టినా.. నాటి ఉన్నతాధికారులు వాటిని బుట్ట దాఖలా చేశారని గుర్తు చేశారు. భక్తులు సమర్పించిన కానుకలను సగం లెక్క చూపి.. సగం దొంగతనంగా తీసుకెళ్లారన్నారు. వీటిపై విచారణ చేపట్టి కేసు నమోదు చేయాలని విజిలెన్స్ ఎస్పీని కోరినట్లు ఆయన వివరించారు. పరకామణిలో దొంగతనం చేసిన ఉద్యోగిని చెట్టు కింద పంచాయతీ చేసినట్లు చేసి.. బేషరతుగా విడిచిపెట్టారని ఆయన వివరించారు. అదేవిధంగా తులాభారంలో దొరికిన దొంగలపై కేసు నమోదు చేయకుండా విడిచిపెట్టారని చెప్పారు. ఈ తరహా సంఘటనలు చూస్తుంటే.. శ్రీవారి ఆభరణాలను సైతం దొంగలించారేమోననే అనుమానం కలుగుతుందన్నారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు మంగళవారం జరగనున్న పాలక మండలి సమావేశంలో సైతం ఈ అంశాన్ని చర్చిస్తానని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# త్వరలో నంది అవార్డులు

● సిఎం, డిప్యూటీ సీఎంల నేతృత్వంలో రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి ● ఇప్పటికే ఇందుకు సంబంధించిన సమాలోచనలు ● అవసరమైన ప్లాన్లు వేస్తామన్న మంత్రి దుర్గేష్ కీలక



అమరావతి .. ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ నంది అవార్డులపై కీలక ప్రకటన చేశారు. త్వరలోనే నంది అవార్డులను ప్రకటిస్తామని అన్నారు. తెలుగు సినిమా పరిశ్రమను నూటికి నూరు శాతం అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. భైరవం సినిమా ట్రైలర్ లాంచ్ కార్యాక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో అద్భుతమైన అందాలు ఉన్నాయని, అక్కడ సినిమా షూటింగులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఏపీలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్, రీరికార్డింగ్ థియేటర్లు నిర్మించడానికి అవసరమైన మద్దతు ఇవ్వడానికి పాలసీ తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ లాగానే విశాఖపట్నాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. చాలా కాలంగా మూలన పడిన నంది అవార్డులను వునరుద్ధరిస్తామని తెలిపారు. త్వరలోనే నంది అవార్డులను ప్రకటిస్తామని కూడా అన్నారు. సినిమా పరిశ్రమకు చెందిన ముఖ్యమైన ప్రొడ్యూషర్లు, దర్శకులు, నటీనటులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్లాన్లు వేస్తామని అన్నారు. సినిమా పరిశ్రమ అభివృద్ధికి నూటికి నూరు శాతం కృషి చేస్తామని చెప్పారు. కాగా, నంది అవార్డులకు చాలా ఏళ్ల చరిత్ర ఉంది. 1964 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు సినిమాలకు నంది అవార్డులు ఇస్తోంది.

## సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్గేట్స్ లేఖ



అమరావతి: దిల్లీలో గేట్స్ ఫౌండేషన్తో జరిగిన ఒప్పంద సమావేశాన్ని ప్రస్తావిస్తూ సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్గేట్స్ లేఖ రాశారు. ఒప్పందం కోసం చంద్రబాబు చూపిన చొరవను అభినందించారు. బృందంతో దిల్లీకి వచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. మంచి వాతావరణంలో చంద్రబాబుతో సంప్రదింపులు జరిపాం. వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధికి, పేదల విద్య, ఆరోగ్యంపై ఒప్పందం చేసుకోవడాన్ని అభినందిస్తున్నా అని బిల్గేట్స్ లేఖలో పేర్కొన్నారు. ఇటీవల దిల్లీలో బిల్గేట్స్తో సమావేశమైన చంద్రబాబు ఏపీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించినట్లు భేటీ అనంతరం చంద్రబాబు ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## జంగారెడ్డిగూడెం ఘటనపై స్పెషల్ టాస్క్ ఫోర్స్..

● కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ● ముగ్గురు అధికారులతో కూడిన టీమ్ ● ప్రభుత్వ ఉత్తర్వులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2022 మార్చిలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం కారణంగా జరిగిన విషాదకర ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనలో దాదావు 22 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో.. ఘటనపై లోతుగా దర్యాప్తు చేపట్టేందుకు, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రత్యేక టాస్‌ఫోర్స్ లో ముగ్గురు అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందానికి ఏలూరు ఎస్పీ కిశోర్ నేతృత్వం వహించనుండగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వేణు ప్రభుకుమార్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సభ్యులుగా ఉండనున్నారు. ఈ బృందం ఘటనపై మల్టీ డిసిప్లినరీ దృష్టి కోణంతో లోతుగా పరిశీలన జరిపి, సమగ్ర నివేదికను అందించనుంది. కల్తీ మద్యం వల్ల జరిగిన మరణాల నేపథ్యంలో నమోదైన నాలుగు కేసులపై సమగ్రంగా పరిశీలన విషమద్రవ్యాల ఉనికి, వాటి మూలాలు, తయారీ ప్రక్రియపై టెక్నికల్ విశ్లేషణ పరిశీలన అవసరమైన మద్యం నమూనాలు, నిబంధనలు ఉల్లంఘించిన మద్యం అమ్మకాలు వంటి అంశాలపై రిపోర్ట్ బాధ్యులను గుర్తించటం, చట్టపరమైన చర్యలకు అవసరమైన ఆధారాలను సేకరించటం భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు సాంకేతిక, పరిపాలనా సిఫార్సులు ఇవ్వడం జరుగుతుంది.

## స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టండి.. : సీఎస్, డీజీపీకి పవన్‌కల్యాణ్ లేఖ

అమరావతి: రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఆయన లేఖ రాశారు. రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

GREATER VISAKHAPATNAM SMART CITY CORPORATION LIMITED, (GVSCCL)
Ref. No: GVSCCL/Project/397(HH Bus Services)/2025-26; Dt 17/05/2025
TENDER NOTICE
GVSCCL desires to invite the tender towards "Request for Proposal (RFP) for "Design, Manufacture, Supply and Commissioning of electrically propelled, fully built Air Conditioned (AC) and Non-AC (NAC)-One number each; Double Deck Type IV (urban) HOHO Buses for operation in Visakhapatnam urban areas". The detailed tender documents can be downloaded from website of https://apeprocurement.gov.in/ from 17/05/2025 onwards. **The last date for online submission of bids is 31/05/2025 up to 05:00 PM.**
For more details contact :
**E-mail: visakhapatnamsmartcity@gvsccl.in**
**Movbile No: 9603336622, 8106455030**
**- MD & CEO, GVSCCL**

# విదేశాంగ రాజనీతిలో మనమెక్కడ ?

భారత్ బలంగా ప్రపంచ చిత్రంపై నిలబడుతున్న దేశం. ముఖ్యంగా పాకిస్తాన్, చైనా,బంగ్లాదేశ్ లాంటి సరిహద్దు దేశాలు ఎప్పటికప్పుడు దేశ భద్రతను ప్రమాదంలోకి నెట్టే కవ్వింపు చర్యలకు పాల్పడినా సంయమనంతో వ్యవహరించే దేశం మనది. కేవలం ప్రతిచర్యగా కాకుండా దీర్ఘకాలికంగా దేశ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని విదేశాంగ వ్యవహారాలు నిర్వహించే పాలన మనకి ఉందనడంలో సందేహం లేదు. కానీ ఇప్పుడు భద్రతా ముప్పు భారత్ కి పెరిగే పరిస్థితులు కనిపిస్తూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ రష్యా ,ఇజ్రాయిల్ నిఘా వ్యవస్థలతో కూడా సత్సంబంధాలు నిర్వహిస్తూ,ఇంకో పక్క మిత్ర దేశాలతో పరస్పర సహకార చర్యలు చేపడుతూ, మరోపక్క శత్రు దేశాల వ్యూహాలను తిప్పి కొట్టే దౌత్య నీతితో కొనసాగుతుంది.

దేశ భద్రత అనేది భారతదేశ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుంది. చుట్టుపక్కల మూడు ప్రధాన దేశాలైన పాకిస్థాన్, చైనా మరియు బాంగ్లాదేశ్ నుండి వచ్చే భద్రతా ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కొనడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల సంవత్సరాల్లో పలు కీలక మార్పులను చేసింది.భారతదేశానికి చరిత్రలో ఎన్నో సార్లు సరిహద్దు ప్రాంతాలపై ముప్పులు ఎదురయ్యాయి. చైనా 1962 యుద్ధం, పాకిస్థాన్తో 1947, 1965, 1971, 1999 (కార్గిల్) యుద్ధాలు, బాంగ్లాదేశ్ నుండి అక్రమ వలసదారుల సమస్యలు ఇవన్నీ భారత భద్రతపై ప్రభావం చూపిన సంఘటనలు.

జమ్మూ కాశ్మీర్, లడాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ వంటి రాష్ట్రాలు సరిహద్దులపై దాడులు, అక్రమ చొరబాట్లు, ఉగ్రవాద చర్యలు, డ్రోన్ ద్వారా ఆయుధ సరఫరా, అక్రమ వలసదారుల చొరబడింపు వంటి ముప్పులకు గురవుతున్నాయి. ఈ ప్రాంతాల్లో పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ ప్రభావం అనూహ్యంగా పెరుగుతోంది.

అజిత్ దోవల్ , ప్రస్తుతం జాతీయ భద్రతా సలహాదారుగా సేవలందిస్తున్న అధికారి. ఆయన భారత భద్రతా వ్యవస్థకు 'బ్రెయిన్' వంటివారు. ఆయన రా లో అధికారిగా పని చేసి, పాకిస్తాన్, మయన్మార్, చైనా వంటి శత్రుదేశాల్లో అంతర్గత కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించిన అనుభవజ్ఞుడు. ఇప్పటి విదేశాంగ విధానంలో అజిత్ దోవల్ కీలకంగా రెండు రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు:బ్యాక్చానెల్ డిప్లొమసీ అంటే , చైనా, పాక్, తాలిబాన్ వంటి సమస్యాత్మక శక్తులతో బహిరంగంగా కాకుండా, రహస్యంగా సంప్రదింపులు జరిపే విధానంలో సమర్థ పాత్ర పోషిస్తున్నారు. ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్, ఇంటెలిజెన్స్ ఆధారంగా ముందస్తు చర్యలు తీసుకోవడం మొదలైన వాటిలో దోహదపడుతున్నారు.అజిత్ దోవల్ ప్రణాళికలతోనే భారతదేశం గల్వాన్ తర్వాత చైనాపై వ్యూహాత్మక ఒత్తిడిని కొనసాగించింది. అంతేగాక, ఆయన మోసాద్ మరియు కెజిబి వంటి అంతర్జాతీయ నిఘా సంస్థలతో కూడా అంతర్గత ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పంచుకుంటూ భారత భద్రతను బలపరుస్తున్నారు.

రాజ్నాథ్ సింగ్, ప్రస్తుతం భారత రక్షణ మంత్రి. రాజకీయంగా నిపుణత, నైతిక ధృఢత్వం కలిగిన ఈ నేత విదేశాంగ విధానానికి తగిన రాజకీయ మద్దతును కల్పిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో భారత రక్షణ వ్యయాన్ని భారీగా పెంచడం, స్వదేశీ ఆయుధాల తయారీలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాన్ని బలపరచడం జరిగింది.రాజ్నాథ్ సింగ్ భారత సైనికులకు ఉత్సాహం నింపే నాయకత్వం, చైనా ముందు వెనుకడుగు వేయని ధృఢత, పాకిస్థాన్ దౌర్జన్యాలపై నేరుగా హెచ్చరికలు వంటి చర్యలతో విదేశాంగ విధానాన్ని మానవిక దృక్పథంతో కాకుండా దేశభద్రత దృష్టితో నిర్వచిస్తున్నారు. ఆయన్ను ఈ విధానంలో "పొలిటికల్ వార్ స్ట్రాటజిస్ట్" అనడంలో సందేహం లేదు.

కెజిబి ఇప్పుడు ఎఫ్ ఎస్ బి గా మారింది కానీ భారత్–రష్యా మధ్య మిలిటరీ అనుబంధం ఇప్పటికీ బలంగా ఉంది. రష్యా నుండి భారత్ అత్యధిక శాతం డిఫెన్స్ ఎక్విప్మెంట్ను దిగుమతి చేస్తోంది. కేవలం ఆయుధాలు మాత్రమే కాదు, ఇంటెలిజెన్స్, ట్రైనింగ్, సైబర్ వార్ఫేర్ వంటి రంగాల్లో కూడా ఈ సంస్థ భారత రా ,ఐబి సంస్థలకు సహకరిస్తోంది. ముఖ్యంగా పాక్, చైనా గురించివ్యూహాత్మక సమాచారాన్ని పంచడం, ఉగ్రవాద నెట్వర్క్లలో చొచ్చుకుపోయే గోప్య సమాచారాన్ని అందించడం వంటి విభాగాల్లో రష్యా కీలక పాత్ర పోషిస్తోంది.అంతేకాక, రష్యా ద్వారా సెంట్రల్ ఆసియా నుండి వచ్చే ముస్లింల మద్దతుతో ఏర్పడే ఉగ్రవాద ఛాయలు పై ముందస్తు హెచ్చరికల రూపంలో భారతకు సహాయం అందుతోంది.

మోసాద్ అనేది ప్రపంచంలో అత్యంత ప్రభావశీలమైన ఇంటెలిజెన్స్ ఏజెన్సీలలో ఒకటి. భారత్%–%ఇజ్రాయెల్ బంధం 2014 తర్వాత మరింత గాఢమైంది. డిఫెన్స్ టెక్నాలజీ, డ్రోన్ వార్ ఫేర్, సైబర్ ఇంటెలిజెన్స్, అన్మ్యాన్డ్ సర్వేలెన్స్ సిస్టమ్స్ వంటి ఆధునిక వ్యవస్థలను మోసాద్ సహాయంతో భారత్ స్వీకరిస్తోంది. ఈ విధంగా చూస్తే, భారత విదేశాంగ విధానం ఒకవైపు అజిత్ దోవల్ వంటి మేధావుల వ్యూహాత్మక చొరవ, మరోవైపు రాజ్నాథ్ సింగ్ లాంటి రాజకీయ నిబద్ధత గల నాయకత్వం, అంతర్జాతీయంగా ఇంటెలిజెన్స్ భాగస్వామ్యం ద్వారా గట్టి స్థాయిలో ఉన్న భారతదేశం రాజనీతి విషయంలో దృఢ0 గా ఉంది.

భారతదేశం ఇప్పటి వరకు అనేక అంతర్గత, బాహ్య సవాళ్లను ఎదుర్కొంటూ తన శక్తిని కొత్త రీతిలో నిరూపించుకుంటోంది. ఈ మారుతున్న ప్రపంచ రాజకీయ సమీకరణల్లో, భారత్ కేవలం ఒక ఆర్థిక శక్తి మాత్రమే కాదు %–% ఒక వ్యూహాత్మక, సైనిక, భద్రతా మరియు దౌత్య పరంగా శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది.

అజిత్ దోవల్ లాంటి మేధావుల వ్యూహరచన, రాజ్నాథ్ సింగ్ లాంటి రాజకీయ నేతల ధైర్యవంతమైన తీరు, రష్యా మరియు ఇజ్రాయెల్ లాంటి ప్రపంచ శక్తుల మద్దతు ఇవన్నీ కలగలిసి భారత విదేశాంగ విధానానికి ఒక కొత్త యుగానికి నాంది పలికాయి. చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి సవాళ్లను తెలివిగానే కాక, ధైర్యంగా కూడా ఎదుర్కొంటున్న భారత్ మౌనంగా ఉండే దేశం కాదు . ప్రతిసారీ ప్రపంచానికి తన శబ్దాన్ని వినిపించే దేశంగా మారుతోంది.భారతదేశం ఇప్పుడు విశ్వాసరహిత ప్రపంచంలో విశ్వసనీయ మిత్రంగా, అత్యాధునిక ఆయుధాల దిగుమతిదారుగా కాక, తయారీదారుగా, ప్రత్యర్థులకు జవాబు చెప్పే మౌలిక వ్యూహాలతో, ఒక అద్భుతమైన మార్గాన్ని సృష్టిస్తోంది.

భవిష్యత్తులో భారత్ యొక్క విదేశాంగ విధానం మూడు కీలక లక్ష్యాలపై నిలవబోతోంది:అవి సామరస్యం తో శాంతి, కానీ అవసరమైతే ప్రతీకారం తో భద్రతబీఆత్మనిర్భరత (ఆత్మనిర్భర్ భారత్) ద్వారా వ్యూహాత్మక స్వావలంబన,ప్రపంచానికి నాయకత్వం ఇచ్చే భవిష్యత్ దౌత్యం.

ఈ నూతన విదేశాంగ దృక్పథంతో, భారత్ భద్రత, అభివృద్ధి, అంతర్జాతీయ గౌరవం అనే మూడు రుములతో కూడిన సమరస భవిష్యత్తును నిర్మిస్తోంది.

ఇది ఒక్క ఉత్తర భారతాన్ని కాదు %–%మొత్తం దేశాన్ని ఒక జాతీయ రక్షణ గోడగా మార్చే మార్గాన్ని సమగ్రంగా నిర్దేశిస్తోంది.విదేశాంగంగా ధైర్యం, వ్యూహంగా తెలివి, అంతర్జాతీయంగా ఆత్మస్థైర్యం బీబీతో భారత్ను ప్రపంచంలో శక్తిమంతమైన దేశాల సరసన నిలబెట్టే సత్య సూత్రాలు.

# పాక్ , బంగ్లా, చైనా కొత్త కుట్రకు నాంది



- 'న్యూ ఇండియా' కాంక్షను నెరవేర్చే దిశగా మోడీ యత్నాలు
- పొరుగుదేశాలతో ఉన్న సంబంధాలు స్థిరంగా ఉండలేదన్నది వాస్తవం
- కాశ్మీర్ విషయంలో జరిగిన యుద్ధం ద్వారా పెరిగిన భారత్-పాక్ శత్రుత్వం
- "హిందీ చినీ భాయ్ భాయ్" అని స్నేహానికి ప్రచారానికి దక్కనిఫలితం
- ముంబైపై జరిగిన ఉగ్రదాడులు ప్రపంచవ్యాప్తంగా పాక్ పై ఒత్తిడి
- కార్గిల్ యుద్ధం ద్వారా మరోసారి బయటపడ్డ పాక్ కుట్రలు

**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశం గణనీయమైన భౌగోళిక విస్తీర్ణం కలిగిన దేశం. దాదాపు 15,000 కి.మీ. భూమిసరిహద్దులు, 7,500 కి.మీ.కు పైగా తీరప్రాంతం కలిగి ఉండటంతో పాటు, పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, మయన్మార్ వంటి 7 దేశాలతో సరిహద్దులు పంచుకుంటోంది. ఇందులో ముఖ్యంగా ఉత్తర, ఉత్తర పశ్చిమ మరియు తూర్పు సరిహద్దులు అత్యంత సున్నితమైన భద్రతా ముప్పులకు లోనవుతున్నాయి.దేశ అభివృద్ధికి తొలి అడ్డుకట్ట ఎప్పుడూ భద్రతా సమస్యే. భద్రత లేని పరిస్థితుల్లో పరిశ్రమలు, పెట్టుబడులు, మానవ వనరుల అభివృద్ధి జరగదు. అందుకే కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'న్యూ ఇండియా' కాంక్షను నెరవేర్చే దిశగా ముందడుగు వేసింది. ఇందులో భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ముఖ్యంగా 2014 తర్వాత దేశ భద్రతా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి.

భారతదేశానికి చరిత్రాత్మకంగా పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ వంటి పొరుగుదేశాలతో ఉన్న సంబంధాలు స్థిరంగా ఉండలేదన్నది స్పష్టమైన వాస్తవం. వీటి నుంచి వస్తున్న భద్రతా ముప్పులు కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి.పాకిస్థాన్ విషయంలో, 1947 విభజనతోనే వ్యతిరేకతకు బీజం పడింది. మొదటిసారి 1947%–%48లో కాశ్మీర్ విషయంలో జరిగిన యుద్ధం ద్వారా భారత్%–%పాక్ శత్రుత్వం ప్రారంభమైంది. ఆ తర్వాత 1965లో జరిగిన రెండవ యుద్ధం పంజాబ్, కాశ్మీర్ ప్రాంతాల్లో తీవ్రంగా జరిగింది. 1971లో తూర్పు పాకిస్థాన్ విషయంపై మూడవ యుద్ధం జరిగింది, ఇందులో భారత్ ఘన విజయాన్ని సాధించింది. ఈ యుద్ధంతో బంగ్లాదేశ్ అనే కొత్త దేశం పుట్టుకొచ్చింది. అయితే యుద్ధాలు ముగిశాక కూడా పాకిస్థాన్ వ్యూహాలు మారలేదు. 1999లో కార్గిల్ యుద్ధం ద్వారా మరోసారి పాక్ కుట్రలు బయటపడ్డాయి.

పాకిస్థాన్, ఉగ్రవాదాన్ని తమ నేరుగా వాడుకునే ఆయుధంగా మలచుకుంది. 1989 తర్వాత జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాద శిబిరాల పెరుగుదల, పాక్ మద్దతుతో హిజ్బుల్ ముజాహిద్దీన్, లష్కరే తోయ్బా, జైషే మహమ్మద్ లాంటి సంస్థలు దేశంలో శాంతిని ధ్వంసం చేశాయి. 2001 లో పార్లమెంట్పై, 2008లో ముంబైపై జరిగిన ఉగ్రదాడులు ప్రపంచ వ్యాప్తంగా పాక్ పై ఒత్తిడి తెచ్చాయి. అయితే దొంగ దారులుగా హవాలా, డ్రోన్ ద్వారా ఆయుధాల పంపిణీ వంటి విధానాలను పాకిస్థాన్ కొనసా గిస్తోంది. పంజాబ్, ఉత్తరభారత్ వంటి ప్రాంతాల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు సోషల్ మీడియా, మతపరమైన ఉగ్రవాద ప్రచారాలను పెంచుతున్నారు.చైనా విషయానికొస్తే, తొలుత 1950లలో "హిందీ చినీ భాయ్ భాయ్" అని స్నేహాన్ని ప్రచారం చేసినా, 1962 యుద్ధంతో అది మాయమైంది. అరుణాచల్ ప్రదేశ్ను చైనా తమదిగా ప్రకటించి, భారత భూభాగంలోకి చొరబ డింది. భారత్ అప్పటికి సైనికంగా అంత బలంగా లేకపోవడంతో వెనుకడుగు వేసింది. ఆ తరువాత కూడా 1967 నాథులా ఘర్షణ, 1987 సుమద్రోంగ్ చూ సంఘటనలు జరిగాయి. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ, 20 మంది భారత జవాన్లు వీరమరణం పొందిన ఘటన చైనా యొక్క అసలైన ముఖాన్ని మరోసారి బయటపెట్టింది.

చైనా భౌగోళికంగా మాత్రమే కాకుండా, సైబర్ యుద్ధం, నీటి రాజకీయాలు, ఆర్థిక ఒత్తిళ్లు ద్వారా భారత్ను ముట్టడి చేస్తున్నది. సింధు నదిపై చైనా నిర్మిస్తున్న ఆనకట్టలు భవిష్యత్తులో జల సంక్షోభానికి దారితీయవచ్చు. వన్ బెల్ట్ వన్ రోడ్, సిపెక్ వంటి ప్రాజెక్టుల ద్వారా భారత్ను వ్యూహాత్మకంగా ముట్టడి చేస్తోంది. ఇదంతా చైనాకు వ్యతిరేకంగా భారత్ మరింత బలంగా ఉండాల్సిన అవసరాన్ని రుజువు చేస్తోంది. బంగ్లాదేశ్ విషయానికొస్తే, 1971లో పాకిస్థాన్ క్రూరత్వం నుంచి విముక్తి పొందేందుకు భారత్ కీలక పాత్ర పోషించింది. లక్షల మంది శరణార్థులు అసోం, బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లోకి వచ్చారు. భారత సైన్యం సహకారంతో బంగ్లాదేశ్ ఏర్పడింది. మొదట్లో బంగ్లాదేశ్తో సంబంధాలు బలంగా ఉన్నా, నెమ్మదిగా అక్రమ వలసదారుల వల్ల భద్రతా సమస్యలు పెరిగాయి. బెంగాల్, అసోం ప్రాంతాల్లో ప్రజాభారం పెరగడం, స్థానిక ఉద్యోగాలు, వనరులపై ఒత్తిడి ఏర్పడింది.ఇటీవల సంవత్సరాల్లో ఐ ఎస్ ఐ మద్దతుతో బంగ్లాదేశ్ మీదుగా భారత్లోకి అక్రమ ఆయుధాలు రావడం, మతపరమైన వ్యతిరేక భావోద్వేగాల ప్రేరణ పెరగడం స్పష్టమైంది. హూజీ, జమాత్ సంస్థలు బెంగాల్లో తమ ఉనికిని పెంచుతున్నాయి. ఇవి భవిష్యత్లో ఆంతరంగిక విఘటనలకు దారితీయవచ్చు.ఈ చారిత్రాత్మక అనుభవాలు భారత ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక. కేవలం సైనికంగా కాకుండా, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో కూడా భద్రతా వ్యూహాలను ముమ్మరంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

**భారత్ ప్రతివ్యూహాలు:**

పాకిస్తాన్ ద్వారా ఉగ్రవాదం, చైనా నుంచి సైనిక దూకుడు, బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసల రూపంలో ఎదురవుతున్న సమస్యలను భారతదేశం దృఢంగా ఎదుర్కొంటోంది. తాజాగా టర్కీ, అజర్బైజాన్ లాంటి దేశాలు కూడా పాకిస్తాన్తో కలిసి ఇండియాపై నెపథ్య మద్దతు ఇస్తున్నట్లు గోప్యంగా వెల్లడవుతోంది.

**అజిత్ దోవల్ కీలక పాత్ర**

జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ గారు భద్రతా వ్యవస్థను దృఢంగా ఆధారపరిచారు. చైనా మరియు పాకిస్తాన్ నుంచి వచ్చే భద్రతా ముప్పులను ముందుగానే గుర్తించేందుకు ఆయన ఆధ్వర్యంలో ఉన్న సంస్థ నిఘా వ్యవస్థలను మరింత ఆధునీకరించుకుంది. ప్రత్యేకంగా భారత భద్రతా దళాలకు మానసిక ధైర్యం, ప్రతిస్పందనా వేగం పెంచేందుకు ప్రత్యేక శిక్షణా పథకాలను అమలు చేస్తున్నారు. చైనా సరిహద్దుల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ను మెరుగుపరచడం ద్వారా, అక్కడ భారత సైనికులు వేగంగా స్పందించగలిగే పరిస్థితిని కల్పించారు.చైనా సరిహద్దుల్లో చురుకైన మిలిటరీ మరియు ఇంటెలిజెన్స్ శక్తిని సమన్వయం చేయడంలో ఆయన ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. పాక్ ఉగ్ర ముఠాలను నిష్ప్రభం చేసే కవర్ ఆపరేషన్లు, డిజిటల్ నిఘా, అంతర్జాతీయ మద్దతు సమీకరణబీ%శ్రీ% ఇవన్నీ దోవల్ నేతృత్వంలో జరుగుతున్నాయి.

**రాజ్నాథ్ సింగ్ – శక్తివంతమైన రక్షణ విధానం**

రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలో భారత రక్షణ వ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. భారత్ స్వదేశీ ఆయుధాల అభివృద్ధిలో పటిష్టంగా ముందుకు సాగుతోంది. సరిహద్దు ప్రాంతాల్లో నూతన సైనిక స్థావరాలు, డ్రోన్ నిఘా వ్యవస్థలు, రాడార్ గమ్యస్థానాల ఏర్పాటు జరుగు తోంది. ఈ చర్యల ద్వారా చైనా మరియు పాకిస్తాన్ దేశాల సరిహద్దు చొచ్చుకొచ్చే అవకాశాలు తగ్గించబడ్డాయి. అలాగే, రక్షణ బడ్జెట్ను పెంచి, నూతన యుద్ధ సామాగ్రి కొనుగోలు చేస్తున్న భారత ప్రభుత్వం, తాత్కాలిక బదులు దీర్ఘకాలిక రక్షణ వ్యూహాలను రూపొందిస్తోంది.భారత్ స్వదేశీ ఆయుధ ఉత్పత్తిని పెంచుతూ, విదేశీ ఆధారాన్ని తగ్గిస్తోంది. ముఖ్యంగా, చైనా–పాక్ బహుళ దూకుడు విధానానికి వ్యతిరేకంగా ట్రిపుల్ లేయర్ భద్రతా వ్యవస్థ రూపొందించడం విశేషం.

**జయశంకర్ పాత్ర – అంతర్జాతీయ మద్దతు సమీకరణ**

విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్, భారత్ యొక్క మౌలిక విదేశాంగ విధానాన్ని పూర్తిగా పునర్నిర్మించారు. బహుళ దేశాల్లో పాకిస్తాన్, చైనా మద్దతుదారులుగా ఉన్న టర్కీ, అజర్బైజాన్ లాంటి దేశాల పన్నాగాలను ప్రపంచానికి వెల్లడించే కార్యక్రమాల్లో ఆయన కృషి అపారంగా ఉంది. యునైటెడ్ నేషన్స్, షాంఘై కోఆపరేషన్, జి20 లాంటి ఫోరంలలో భారత్కి మరింత సమర్థత తీసుకువచ్చారు.

**పీయూష్ గోయల్ %–% వ్యాపారమార్గాల ద్వారా వ్యూహాత్మక ఒత్తిడి**

పీయూష్ గోయల్ వాణిజ్య రంగంలో చైనా, బంగ్లాదేశ్, టర్కీ లాంటి దేశాల మీద వ్యాపార ఒత్తిడి పెంచే విధానాలు అమలు చేస్తున్నారు. "ఆత్మనిర్భర్ భారత్"కు అనుగుణంగా స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, శత్రుదేశాల దిగుమతులను క్రమంగా తగ్గిస్తున్నారు. ఎఫ్టీఏలు, ట్రేడ్ బ్లాకులపై భారత ఒత్తిడి పెరుగుతోంది.


**మోసాద్ మరియు కెజిబి మద్దతు**

ఇజ్రాయెల్ యొక్క మోసాద్ సంస్థ భారత ఇంటెలిజెన్స్కు కీలక మద్దతు అందిస్తోంది. ఉగ్రవాద శిబిరాలపై పక్కాగా సమాచారాన్ని అందించడం, డిజిటల్ నిఘా, ప్రత్యేక బలగాల శిక్షణలో భాగస్వామ్యం చేయడం జరుగుతోంది. రష్యా ద్వారా భద్రతా సహకారం, ముఖ్యంగా కెజిబి మిగిలిన నిఘా వ్యవస్థల ద్వారా తూర్పు యూరప్, మిడిల్ ఈస్ట్లో సమాచార సమీకరణ జరుగుతోంది.

సరిహద్దు బలగాల ఆధునీకరణ: భారత సైన్యం కోసం ప్రత్యేకంగా ఉత్తర సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు %–% రహదారులు, బ్రిడ్జిలు, మౌలికంగా రవాణా %–% వేగంగా అభివృద్ధి చేయబడతాయి. శీతాకాలంలో సైనిక చలనం నిలిచిపోకుండా ఉండేందుకు అత్యాధునిక డ్రోన్లు, స్నో మొబైల్లు అందించడంబీమౌలిక భద్రతకు ముప్పును ముందుగానే గుర్తించేందుకు సాటిలైట్ నిఘా, ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్, హ్యూమన్ ఇంటెలిజెన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత నిఘా వ్యవస్థలు ఏర్పాటు చేయడంబీచైనా, పాక్ దేశాల హ్యాకింగ్ ప్రయత్నాలకు వ్యతిరేకంగా సైబర్ వార్ రూమ్లు, డిజిటల్ సైనిక బలగాలు ఏర్పాటవుతాయి. ముఖ్యమైన డేటా కేంద్రాలకు మల్టీ లేయర్డ్ సెక్యూరిటీ అమలు చేయడంబీగ్లాదేశ్ వంటి దేశాలతో నీటి పంపిణీ అంశంలో ఒప్పందాలు పునః సమీక్ష చేసి, ఉత్తర రాష్ట్రాల్లో నీటి అందుబాటును భద్రంగా ఉంచేలా వ్యవహరించడం వంటి భవిష్యత్తు చర్యలతో భారత్ పెద్ద ఎత్తునే రక్షణా వ్యవస్థను పటిష్టపరచుకునే దిశలో ఉంది.

భారతదేశం భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని భద్రత, విదేశాంగం, ఆర్థిక రంగాల్లో సమగ్ర వ్యూహాలను రూపొందిస్తోంది. అజిత్ దోవల్, రాజ్నాథ్ సింగ్, జయశంకర్, పీయూష్ గోయల్ వంటి నాయకుల సమన్వయంతో ఏర్పడిన బలమైన బృందం భారత భద్రతను మరింత పటిష్టంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. మోసాద్, కెజిబి వంటి సంస్థల మద్దతుతో పాటు దేశీయంగా అధునాతన సాంకేతికత, భద్రతా చర్యలు అమలవుతున్నాయి.ఈ సమగ్ర చర్యలతో భారత్ ఒక బలమైన, ధైర్యవంతమైన, వ్యూహాత్మకంగా సిద్ధంగా ఉన్న దేశంగా మారుతోంది. ఉత్తర భారత రాష్ట్రాలు భద్రంగా ఉండటమే కాక, భారత్ గ్లోబల్ పవర్గా ఎదగటానికి ఈ విధానాలు మార్గం వేస్తున్నాయి.

# 'ష్.. గప్ చుప్' !.. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సైలెంట్..



- అంతర్గతంగా, బయట అన్ని పార్టీలపై కేడర్ గుర్రు
- తెలంగాణను పదేండ్ల పాటు పాలించిన బీఆర్ఎస్
- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్కు చాన్స్
- 17 నెలలు దాటుతున్నా సాగని మంత్రి వర్గ విస్తరణ, పార్టీ పదవుల పంపకాలు
- అటు గులాబీలో జోష్ వచ్చినట్టే వచ్చి.. మళ్లీ మొదటికి..!
- ఇటు గ్రామస్థాయిలో బలమంటూ కలగానే మిగిలిన కమల వికాసం..!

**- అంబీర్ శ్రీకాంత్,**
**81859 68059.**

తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలు కీలక విషయాల్లో 'ష్.. గప్ చుప్'! వైఖరి సుస్పష్టగా కనిపిస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ.. ఈ మూడు పార్టీల్లోనూ అంతర్గ తంగా, బయట ఆయా పార్టీలపై కేడర్ గుర్రుగానే ఉన్నట్టు టాక్. తెలంగాణను పదేండ్ల పాటు బీఆర్ఎస్ పాలించగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్కు చాన్స్ ఇచ్చారు. ఎలక్షన్స్ సందర్భంగా హస్తం పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారంటీల అమలుపై ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పార్టీ అంతర్గత వ్యవహారాల వల్ల పార్టీలో ఇంటర్నల్ ఫైట్ జరిగి పాలనపైన ఎఫెక్ట్ పడుతోందనే డిస్కషన్ నడు-స్తున్నది. ప్రభుత్వం ఏర్పడి సుమారు 17 నెలలు దాటుతున్నా మంత్రి వర్గ విస్తరణ, పార్టీలో పదవుల పంపకాలు జరగలేదు. ఎన్నో ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని పేర్కొంటున్న ప్రస్తుత సర్కారు రాష్ట్రాన్ని గాడీన పెట్టేందుకు సరైన రీతిలో ముందుకెళ్లడం లేదని విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. పార్టీలో ఇంటర్నల్ ఇష్యూస్ ఓ వైపు.. మరో వైపు హైకమాండ్ సరైన రీతిలో పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ పాలనలో సీఎంకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి 'నివురు గప్పిన నిప్పు'లా ఉందని వినికిడి.

ప్రతిపక్ష బీఆర్ఎస్ పరిస్థితి రాష్ట్రంలో అంతంతమాత్రంగానే ఉందని రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది. గులాబీ కేడర్ పార్టీ అధినేత కేసీఆర్ తీరుపైన అంతగా మెచ్చుకోలుగా లేదు. పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా కేసీఆర్ స్పీచ్పైన ఎన్నో ఆశలు పెట్టుకోగా, వాటన్నింటినీ అడియాసలు చేశారని బహిరంగంగానే కొందరు అభిప్రాయపడుతున్నారు. పదేండ్ల పాటు రాష్ట్రాన్ని నడిపించిన ఓ పార్టీ అధినేత అయిన కేసీఆర్.. సభలో కార్యకర్తలపై అసహనం వ్యక్తం చేయడం పట్ల కొంత డివైడ్ టాక్ వినబడుతోంది. పైగా ఇప్పటికీ ప్రజలనే తప్పు పడుతున్నట్టుగా కేసీఆర్ వ్యవహారసరళ సభా వేదికపైన స్పష్టమైందని వెల్లడిస్తున్నారు. ఇక పార్టీలో అధ్యక్ష పదవికి కేటీఆర్, హరీశ్రావుతో పాటు కవిత పోటీ పడుతుండటం పట్ల డిస్కషన్ అయితే సా..గుతూనే ఉంది. కవిత మరో పార్టీ పెడతారనే చర్చ సైతం జరుగుతోంది. పైగా ఆమె 'అమెరికా' టూర్ అంశం అలా పక్కనబెడితే.. హరీశ్రావుతో కేటీఆర్ వరుస సమావేశాలు అవుతుండటం.. పార్టీ అధినాయకత్వ సభలో కేసీఆర్ ఇచ్చిన సంకేతాల ప్రకారం.. కేటీఆర్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా అధికారికమవుతారా? అనే చర్చకు తెరపడటం లేదు. అయితే, రజతోత్సవ సభలో కేవలం కేసీఆర్ తర్వాత కేటీఆర్ ఫొటోలు మాత్రమే ప్రదర్శితం కాగా, ఇక బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కేటీఆర్, జాతీయ అధ్యక్షుడిగా కేసీఆర్ ఉంటారనే ఊహాగానాలువినబడుతున్నాయి. ఈ ప్రచారాన్నింటికీ చెక్ పడి.. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసి.. ఉద్యమ స్ఫూర్తితో గులాబీ జెండాను ఎగురవేసేందుకు సమర్థవంతమైన కార్యాచరణ, క్రియాశీల పోరాటాల ప్రణాళిక సిద్ధమయ్యేది ఎప్పుడో.. మరి..

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎంతో ఊపుతో ఉన్న బీజేపీ పరిస్థితి బండి సంజయ్ కుమార్ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన నాటి నుంచి సందిగ్ధావస్థలోనే ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలు, ఆ తర్వాత శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ బెటర్ పర్ఫార్మెన్స్ ఇచ్చినా.. ఇప్పటికీ పార్టీ క్షేత్రస్థాయిలో మాత్రం ఊగిసలాట ఉందనే డిస్కషన్ జరుగుతున్నది. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంతో మంది నాయకులు పోటీ పడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. కానీ, నియామకం మాత్రం జరగడం లేదు. అధికార కాంగ్రెస్ నూతన టీపీసీసీ చీఫ్ను నియమించుకుని.. 'స్థానిక' ఎలక్షన్స్ కు సమాయత్తమవుతోంది. బీజేపీ మాత్రం ఇంకా నూతన రాష్ట్ర అధ్యక్షుడిని ఖరారు చేయలేదు. ఈటల రాజేందర్ పేరు దాదాపుగా ఖరారైందని, ఆయన సైతం బీజేపీ రాష్ట్ర ఆఫీసుకు వెళ్లొచ్చారనే వార్తలూ వినబడ్డాయి. కానీ, ఇంకా పార్టీ అధికారికంగా మరో వ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించలేదు. కేంద్ర మంత్రి, జమ్మూకశ్మీర్ వ్యవహారాల పరిశీలకులుగా ఉన్న జి.కిషన్రెడ్డినే ప్రస్తుతం కమల దళపతిగా ఉన్నారు. నూతన బీజేపీ అధ్యక్షుడి నియామకం తర్వాతే పార్టీ గాడిలో పడే చాన్సెస్ ఉంటాయని పేర్కొంటున్నారు. మొత్తంగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో కీలకమైన మూడు పార్టీలూ ముచ్చటగా ఒకే రకమైన 'ష్.. గప్ చుప్..' సందిగ్ధ వాతావరణంలో ఉండగా, ఆ ఎన్విరాన్మెంట్ బ్రేక్ అయ్యేది ఎప్పుడో.. చూడాలి.

# సహకార స్ఫూర్తికి పాలకుల గండి!

రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు 2018 లో ఎన్నికలు నిర్వహించాల్సిన రాష్ట్ర పాలకులు ఎన్నికలు నిర్వహించకుండా కుంటిసాకులతో వాయిదా వేస్తూ వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు.ఆయా సంఘాల్లో రైతులే సభ్యులుగా కొనసాగుతూ, ఆ రైతులే పాలకవర్గాన్ని ఎన్నుకునే సత్సంప్రదాయం నుంచి పాలకవర్గాల స్థానంలో తాము ఎంపిక చేసిన అధికార పార్టీ కార్యకర్తలతో ఒక పర్సన్ ఇన్ చార్జి, ముగ్గురు సభ్యుల కమిటీకి బాధ్యతలు అప్పగించి సహకార స్ఫూర్తికి నీళ్ళొదిలారు.సెంటు భూమి లేకపోయినా, రైతు కాకపోయినా రాజకీయ పైరవీలు చేసిన వాళ్ళకు సహకార సంఘాల పెత్తనం అప్పగించిన వైనం విస్తు గొల్పుతుంది. 2018 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా తప్పు చేస్తే అదే ఒరవడిని గత వైకాపా ప్రభుత్వం ఐదు సంవత్సరాలపాటు కొనసాగించింది. ఈ విధంగా ప్రభుత్వం ఎంపికలతో సహకార సంఘాలకు గ్రహణం పట్టింది.అవినీతి, అక్రమాలకు అడ్డే లేకుండా పోయింది.ఈ కొత్త విధానంలో ఎమ్మెల్యే సిఫారసులే కీలకం.అక్కడే అవినీతికి బీజం వేశారు. వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో ఎమ్మెల్యేల పెత్తనం, జోక్యం అవాంఛనీయం! సంవత్సరం క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగించడం సరైన పద్ధతి కాదు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలంటున్న ముఖ్యమంత్రి వ్యవసాయ సహకార ప్రాథమిక సంఘాలకు పాలక వర్గాలను ఆయా సంఘాల్లో సభ్యులుగా ఉన్న రైతులనే ఎన్నుకునే విధానం నుంచి ఎందుకు వెనకడుగు వేస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఆ నామినేషన్లలో కూడా అసలు వ్యవసాయంలో ఓనమాలు తెలియని వారిని,సెంటు భూమి లేని వారిని రాజకీయ అవసరాల కోసం నామినేషన్ పద్ధతిలో నియమించడం అసంబద్ధం,అనైతికం కూడా! అలాగే చేనేత సహకార సంఘాలకు కూడా ఎన్నికలు జరపాల్సి ఉంది.అయితే రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి దసరా నాటికి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం ఆహ్వానించదగిన పరిణామం. అలాగే వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు కూడా సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరిపించి వాటిని సమర్థవంతంగా నిర్వహించే సంస్కరణలు చేపట్టాలి.ఇప్పటికే డిజిటలైజేషన్ చేసి అక్రమాలకు కొంతమేరకు అడ్డుకట్ట వేశారు.ఆయా సహకార సంఘాల్లో కేవలం రైతులే సభ్యులుగా ఉంటూ, వారే పాలక వర్గాలను ఎన్నుకుంటే జవాబుదారీతనం పెరుగుతుంది.క్రమం తప్పకుండా సమావేశాలు జరిపించడం,లావాదేవీల ఆడిట్లు ఎప్పటికప్పుడు జరిపిస్తే రైతులకు మేలు జరుగుతుంది. ఒక్క వ్యవసాయ రుణాలే కాకుండా ఎరువులు,విత్తనాలు,పురుగు మందుల అమ్మకాలు చేపట్టి రైతులకు గరిష్టంగా సేవలు అందేలా ప్రభుత్వం చొరవ చూపాలి. రాష్ట్ర పాలకులు ఆ విధంగా రైతుల మెప్పు పొందాలి కానీ తాత్కాలిక రాజకీయ అవసరాల కోసం వ్యవసాయ సహకార పరపతి సంఘాలను నిర్వీర్యం చేస్తే భంగపాటు తప్పదు. ఇప్పటి వరకు వెలుగు చూసిన అక్రమాలపై పూర్తి విచారణ జరిపించి కైంకర్యం చేసిన నిధులు రాబట్టాలి.బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**గరిమెళ్ల రామకృష్ణ,ం 7569972058**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు


### . సెన్సెక్స్ 271, నిఫ్టీ 74 పాయింట్ల చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు నష్టాలు చవిచూశాయి. ముఖ్యంగా ఐటీ షేర్లు ప్రధానంగా నష్టాలు మూటగట్టుకున్నాయి. అమెరికా ప్రభుత్వ క్రెడిట్ రేటింగ్ను మూడీస్ సంస్థ ఎఎఎ నుంచి ఎఎ1 తగ్గించింది. దీంతో ఐటీ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుండడమే ఇందుక్కారణం. ఈ క్రమంలో నిఫ్టీ 25 వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,354.92 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,330.59) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడింది. ఇంట్రాడేలో 81,964.57 – 82,424.10 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 271.17 పాయింట్ల నష్టంతో 82,059 వద్ద ముగిసింది. నిఫ్టీ 74.35 పాయింట్ల నష్టంతో 24,945.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.40గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, రిలయన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. పవర్గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ, ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సూచీలు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.72 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3239 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## భారత్ ఈ-కామర్స్ రంగానికి వ్యతిరేకంగా నిరసనలు

### విదేశీ నిధులు పొందుతున్న సంస్థలు ఆజ్యం?



హైదరాబాద్ ఎ 2025 ఏప్రిల్ ప్రారంభంలో పట్నా వీధులు అసాధారణంగా నిలిచిపోయాయి. ఆహార డెలివరీలు ఆలస్యం అయ్యాయి, ప్యాకేజీలు డెలివరీ కాలేదు, రైడ్–హెయిలింగ్ సేవలు మందగించాయి. ఈ అంతరాయం వెనుక గిగ్ వర్కర్స్ అసోసియేషన్ , అమెజాన్ ఇండియా వర్కర్స్ యూనియన్ కు అనుబంధం గా ఉన్న గిగ్ కార్మికులు నిర్వహించిన సమ్మె ఉంది. ఇటీవల పుణె, హైదరాబాద్, చెన్నై వంటి కీలక ఇ–కామర్స్ హబ్లలో కూడా ఇలాంటి నిరసనలు చెలరేగా యి. అయితే ఫ్లిప్కార్ట్, మీషో వంటి ఇతర కంపెనీలు పెద్దగా సవాలు చేయబడకుండానే ఉండగా, అమెజాన్ వంటి బహుళజాతి సంస్థలనే ఎంపిక చేసుకుని లక్ష్యంగా చేసుకునే విధానం పెరుగుతున్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నిరసనల దుమ్ము చల్లారుతున్న కొద్దీ, పరిశీలకులు ఒక ఆసక్తికరమైన ధోరణిని గమనించారు: నిరసనలు ఎక్కువగా – అమెజాన్, స్విగ్గీ, జొమాటో – వంటి నిర్దిష్ట కంపెనీలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఫ్లిప్కార్ట్, మీషో వంటి ఇతర ప్రధాన సంస్థలకు ఈ సెగ తాకలేదు. ఈ విధమైన ఎంపిక స్వభావం విస్తృత ప్రశ్నను లేవ నెత్తింది: **ఈ నిరసనలు పూర్తిగా కార్మిక హక్కుల గురించేనా, లేదా మరింత లోతుగా ఏదైనా జరుగుతోందా?**

భారతదేశ గిగ్ ఎకానమీ దేశం 100 బిలియన్ల ఇ–కామర్స్ యంత్రంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తుంది. దేశవ్యాప్తంగా చిన్న వ్యాపారాలు, చేతివృత్తులవారు, ఎంఎస్ఎంఈలకు సాధికారికత ఇస్తుంది. దీంతో, డెలివరీ సేవలు నిలిచిపోయినప్పుడు, 'అల'జడి ప్రభావాలు (రిపుల్ ఎఫెక్ట్స్) తక్షణమే మరియు విస్తృతంగా ఉంటాయి. గత ఏడాది కాలంగా అనేక భారతీయ నగరాల్లో అమెజాన్కు వ్యతిరేకంగా అమెజాన్ ఇండియా వర్కర్స్ యూనియన్ తన స్వరాన్ని పెంచుతోంది. ప్రెస్ కాన్ఫరెన్సు, డిజిటల్ ప్రచారాల నుండి వీధి స్థాయి ఆందోళన వరకు, ఈ యూనియన్ అమెజాన్ను గిగ్ వర్కర్ దోపిడీకి చిహ్నంగా మరింతగా నిలబెట్టింది. అయితే, అమెజాన్ ఇండియా వర్కర్స్ యూనియన్ ఒక స్వతంత్ర దేశీయ ఉద్యమం కాదు. దీనికి అంతర్జాతీయ ఇ–కామర్స్ సంస్థలపై బలమైన వ్యతిరేకతకు పేరుగాంచిన జెనీవాకు చెందిన కార్మిక సంఘాల సమాఖ్య యుఎన్ఐ గ్లోబల్ మద్దతు ఉంది. యూరప్, ఉత్తర అమెరికాలో ప్రారంభించబడిన గ్లోబల్ ఇనిషియేటివ్ అయిన మేక్ అమెజాన్ పే ప్రచారం వెనుక యుఎన్ఐ గ్లోబల్ కూడా కీలక శక్తిగా ఉంది. ఇది ఇప్పుడు భారతదేశంలో ఆదరణ పొందింది. ఈ సంబంధాలు స్వచ్ఛ జలాలను బురదమయంగా యుఎన్ఐ చేస్తాయని విమర్శకులు అంటున్నారు. "నిధులు, సందేశాలు విదేశీ ఉద్యమకారుల అజెండాలతో చాలా దగ్గరగా ఉన్నప్పుడు, ఉద్దేశ్యాన్ని ప్రశ్నించకుండా ఉండటం కష్టం" అని న్యూఢిల్లీకి చెందిన థింక్ ట్యాంక్ నిపుణుడు ఒకరు చెప్పారు.

**కార్మిక సంక్షేమం వర్సెస్ పాలసీ మ్యానిపులేషన్**

భారతదేశంలోని గిగ్ ఎకానమీ కార్మికులు సమగ్ర కార్మిక రక్షణలతో సహా మెరుగైన రక్షణలు పొందాల నడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ అంతర్జాతీయ ఆందోళనలు, స్థానిక అంతరాయాల మధ్య ఉద్భ విస్తున్న అతివ్యాప్తి ఈ కథనాన్ని క్లిష్టతరం చేస్తోంది. అపారదర్శక నిధుల వనరులతో నిరసనలు, ఎంపిక చేసిన ఆగ్రహం కార్మిక హక్కులను ఆర్థిక వృద్ధితో సమతుల్యం చేసే నిజమైన ప్రయత్నాన్ని పట్టాలు తప్పేలా చేసే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. "విదేశీ నిధులతో కూడిన ఉద్యమశీలత, ముఖ్యంగా ఎంపిక చేసిన సంస్థలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు, మార్కెట్ డైనమిక్స్ మరియు విధాన చర్చలను అది వక్రీకరించగలదు" అని ఓ నిపుణుడు అన్నారు.

**భారత్ పయనం ఎటువైపు?**

2047 నాటికి వికసిత్ భారత్ అనే దార్శనికతతో భారతదేశం ముందుకు సాగుతున్నందున, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ దాని వ్యూహానికి కేంద్రంగా ఉంటోంది. కానీ వేగంగా వృద్ధి చెందుతున్న రంగంలో, నియంత్రణ సంస్థల ప్రభావం నేటికీ కొనసాగుతున్నచోట, ఇప్పటికే పుంజుకుంటున్న అట్టడుగు స్థాయి ఉద్యమాల ముసుగులో ఉన్న ప్రపంచ ప్రచారాల ప్రభావం ఎల్లప్పుడూ జాతీయ ప్రాధాన్యతలతో సరిపెట్టుకోని విధంగా విధానాన్ని రూపొందించవచ్చు. ప్రభుత్వం, పరిశ్రమ సంస్థలు, పౌర సమాజం కార్మిక సంస్థలలో పారదర్శకతను నిర్ధారించడానికి కలిసి రావా లి – ముఖ్యంగా విదేశీ నిధులు తమ ప్రభావం చూపిస్తున్నప్పుడు. మరీ ముఖ్యంగా, భారతదేశం తన స్వంత మార్గాన్ని రూపొందించుకోవాలి – తన డిజిటల్ వృద్ధిని నడిపించే వ్యవస్థాపక ఇంజిన్ను పెంపొందించు కుంటూ కార్మికుల హక్కులను గౌరవించే మార్గంగా అది ఉండాలి.

## టొయోటా కిర్లోస్కర్ మోటర్ 'మెగా సమ్మర్ సెలబ్రేషన్'




బెంగళూరు, : ఈ సీజన్ కోసం తమ 'మెగా సమ్మర్ సెలబ్రేషన్' ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్ షిప్లలో అందుబాటులో ఉంటుంది. కొత్తకారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసిం గ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్గ్రేడ్ చేయడం , ఆకర్షణీయమైన డీల్ను పొందటం దీనితో సాధ్యమవుతుంది. 'మెగా సమ్మర్ సెలబ్రేషన్' లో భాగంగా తమ "కస్టమర్–ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్ మరియు ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు తెలంగాణ లలో టయోటా యొక్క అధీకృత డీలర్షిప్లలో అందుబాటులో ఉంది.

ఈ ప్రచారం గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్–సర్వీస్–యూజ్డ్ కార్ – సౌత్ రీజియన్, చీఫ్ రిప్రజెంటేటివ్ – వైస్ ప్రెసిడెంట్, వైస్లైన్ సిగామణి మాట్లాడుతూ, "టొయోటా కిర్లోస్కర్ మోటర్లో, మా లక్ష్యం అసాధారణమైన వాహనాలను అందించడంపై మాత్రమే కాదు, ప్రతి కస్టమర్ టచ్ పాయింట్ను సౌలభ్యం, సంరక్షణ మరియు సంతృప్తితో పెంచడానికి కట్టుబడి ఉండటం. 'మెగా సమ్మర్ సెలబ్రేషన్'తో, టొయోటా యాజమాన్య అనుభవానికి మరింత విలువను తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ వేడుకలో భాగంగా, మేము ఉచిత కార్ హెల్త్ చెకప్ను కూడా అందిస్తున్నాము, తద్వారా కస్టమర్లు నమ్మకంగా, ఉత్సాహంగా మరియు మనశ్శాంతితో వేసవిలోకి డ్రైవ్ చేయవచ్చు" అని అన్నారు.




## 'హైడ్ పేమెంట్'ను పరిచయం చేసిన పేటీఎం

హైదరాబాద్: దేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ మరియు మొబైల్ చెల్లింపులు,క్యూఆర్ కోడ్లు మరియు సౌండ్బాక్స్ యొక్క మార్గదర్శకుడు పేటీఎం (వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్), దాని చెల్లింపు అనుభవానికి 'హైడ్ పేమెంట్' అనే కొత్త గోప్యత–కేంద్రీకృత జోడింపును ప్రవేశ పెట్టింది. ఈ కొత్త సామర్థ్యం వ్యక్తులు తమ చెల్లింపు చరిత్ర నుండి ఎంచుకున్న లావాదేవీలను ప్రైవేట్గా దాచడానికి మరియు దాచడానికి అనుమతిస్తుంది, అవసరమైనప్పు డల్లా అన్ని లావాదేవీలను సురక్షితంగా యాక్సెస్ చేస్తూనే వారి రికార్డులు ఎలా ప్రద ర్శించ బడతాయో దానిపై ఎక్కువ నియంత్రణ ను అందిస్తుంది. కస్టమర్ ఫీడ్బ్యాక్కు ప్రతిస్పందనగా రూపొం ఈ జోడింపు, రోజువారీ చెల్లిం పులను నిర్వహించడంలో ఎక్కువ విచక్షణ అవసరాన్ని పరిష్కరిస్తుంది. ఇది ఆశ్చర్యకరమై న బహుమతి అయినా, లేట్–నైట్ ఫుడ్ ఆర్డర్ అయినా, ఫార్మసీ సందర్శన అయినా లేదా స్థానిక దుకాణం నుండి వ్యక్తిగత కొనుగోలు అయినా, 'హైడ్ పేమెంట్' అటువంటి లావా దేవీలను ప్రైవేట్గా లేదా వీక్షణకు దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది లను దాచిపెట్టడానికి వ్యక్తిగత ఖర్చులను ప్రైవేట్గా ఉంచడానికి సహాయపడుతుంది మరియు డైట్లో ఉన్నప్పుడు తీపి ఆనందాన్ని గుర్తించ కుం డా ఉండటానికి అనుమతిస్తుంది – యాక్సెసిబిలిటీని రాజీ పడకుండా చెల్లింపు చరిత్రపై ఎక్కువ నియంత్రణను అందిస్తుంది. పేటిఎం ప్రతినిధి మాట్లాడుతూ, "మా కస్టమర్లకు ఏమి అవసరమో అర్థం చేసుకోవడంపై మా దృష్టి ఎల్లప్పుడూ ఉంది మరియు ఇది మా మొబైల్ చెల్లింపు ఆవిష్కరణలకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంది. 'చెల్లింపును దాచు'తో, గోప్యతను కాపాడుకుంటూ లావాదేవీలను దాచడానికి మరియు దాచడానికి వ్యక్తులను మేము అనుమతిస్తున్నాము. ఇది రోజువారీ చెల్లింపులకు మరింత నియంత్రణ మరియు సౌకర్యాన్ని తెచ్చే ఆలోచనాత్మకమైన అదనంగా ఉంది." అని చెప్పారు.

## ఇండియన్ ఆర్మీ మరియు కామన్ సర్వీస్ సెంటర్ ఈ-గవర్నెన్స్ తో యాక్సిస్ బ్యాంక్ ఎంఓయూ

న్యూఢిల్లీ : భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, ఆర్మీ మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల కోసం ఒక ప్రత్యేక చొరవ అయిన ప్రాజెక్ట్ నామన్ కు మద్దతు ఇవ్వడానికి ఇండియన్ ఆర్మీ మరియు సిఎస్ సి ఈ–గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ తో త్రైపాక్షిక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది.

లెఫ్టినెంట్ జనరల్ రంజీత్ సింగ్, డీజీ డీఐ–డబ్ల్యూబీ బ్రిగేడియర్ మందీప్ సింగ్, ఎస్ఎం, బ్రిగేడియర్ డీఐఏవీ సమక్షంలో ఈ ఎంఓయూపై సంతకం చేశారు బీ యాక్సిస్ బ్యాంక్, భారత్ బ్యాంకింగ్ ఎగ్జి క్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మోహిత్ జైన్ మరియు సిఎస్ సి ఇ–గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ హరీష్ ఒబెరాయ్. ఈ ప్రాజెక్ట్ కింద, యాక్సిస్ బ్యాంక్ ఆర్మీ మాజీ సైనికులు, యుద్ధ వితంతు వులు మరియు %చీూఖ% లకు అవసరమైన సేవలను అందించడానికి, సంక్షేమం మరియు పెన్షన్ సంబంధిత సహాయాన్ని సులభంగా పొందేలా ఫెసిలిటేషన్ సెంటర్ల స్థాపనకు మద్దతు ఇస్తుంది.




2023లో ప్రారంభించబడిన ప్రాజెక్ట్ నమన్, రక్షణ మంత్రిత్వ శాఖ రక్షణ సిబ్బందికి పెన్షన్ సంబంధిత ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ప్రారంభించిన డిజిటల్ పెన్షన్ వ్యవస్థ సిస్టమ్ ఫర్ పెన్షన్ అడ్మినిస్ట్రేషన్ – రక్ష ను అమలు చేయడంపై దృష్టి పెడుతుంది. ఈ భాగస్వామ్యం కింద, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, జమ్ము కాశ్మీర్ పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, నాగాలాండ్, రాజస్థాన్ మరియు ఇతర రాష్ట్రాలతో సహా 13 రాష్ట్రాలలోని 25 డిఐఏవి స్థానాల్లో సిఎస్సిలు ఏర్పాటు చేయబడతాయి. ఈ ఫెసిలిటేషన్ కేంద్రాలు వివిధ ప్రశ్నలు ఆందోళనలను నిర్వహించడానికి సన్నద్ధమవుతాయి, దేశానికి సేవ చేసిన వారికి సమగ్ర మద్దతును అందిస్తాయి.

ఈ భాగస్వామ్యం గురించి యాక్సిస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునీష్ శారదా మాటాడుతూ, "యాక్సిస్ బ్యాంక్లో, ప్రాజెక్ట్ నామన్కు మద్దతు ఇచ్చినందుకు భారత సైన్యం మరియు సిఎస్ సి ఇ–గవర్నెన్స్తో భాగస్వామ్యం చేసుకోవడం మాకు చాలా గౌరవంగా ఉంది. ఈ సహకారం దేశ నిర్మాణం పట్ల మా అచంచలమైన నిబద్ధతను మరియు దేశానికి నిస్వార్థంగా సేవ చేసిన రక్షణ సిబ్బందికి మా హృదయపూర్వక కృతజ్ఞతను నొక్కి చెబు తుంది. ఈ భాగస్వామ్యం ఆర్మీ అనుభవజ్ఞు లకు మరియు వారి కుటుంబాలకు మరింత సమగ్రమైన మరియు సహాయక వాతావరణా న్ని సృష్టించడ ంలో సహాయపడుతుందని మేము విశ్వసిస్తున్నాము." అని అన్నారు.

ఈ సందర్భంగా బ్రిగేడియర్ మన్దీప్ సింగ్, SM, బ్రిగేడియర్ డిఐఏవి, మాట్లాడుతూ, , "ఈ భాగస్వామ్యం మా మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగు. యాక్సిస్ బ్యాంక్ మరియు సిఎస్ సి ఇ–గవర్నెన్స్ మద్దతుతో, దేశానికి సేవ చేసిన వారికి సజావుగా మరియు గౌరవప్రదమైన సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము." అన్నారు.

## ఎస్టిపిఐతో ఇండస్ఇండ్ బ్యాంక్ ఒప్పందం

భారతదేశ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను శక్తివంతం చేయడానికి ఇండస్ఇండ్ బ్యాంక్–ఏఐసి సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా నెక్ట్స్ తో అవగాహన ఒప్పందంపై సంతకం ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కింద సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా ప్రత్యేక ప్రయోజన వాహనం అయిన ఏఐసి సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా నెక్ట్స్ తో అవగాహన ఒప్పందం పై సంతకం చేసినట్లు ఇండస్ఇండ్ బ్యాంక్ ఈరోజు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ప్రారంభ దశ స్టార్టప్లు ఎంఎస్ఎంఈ ఎంఎసః ఎంఈ లకు అవసరమైన ఆర్థిక పరిష్కారాలు, మార్గదర్శకత్వం మరియు నిర్మాణాత్మక మద్దతును అందించడానికి రూపొందించబడింది, రెండు సంస్థల ఉమ్మడి బలాలను ఉపయోగించి ఆవిష్కరణ మరియు స్థిరమైన వృద్ధిని పెంపొందించుకుంటుంది




ఈ సహకారం కింద, ఇండస్ ఇండ్ బ్యాంక్ సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా / సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా నెక్ట్స్ తో అనుబంధించబడిన ప్రారంభ దశ స్టార్టప్లకు మద్దతు ఇవ్వడానికి, వారి ప్రయాణంలోని ప్రతి దశలో వారికి సాధికారత కల్పించడానికి వివిధ రకాల బ్యాంకింగ్ పరిష్కారాలను అందిస్తుంది. బ్యాంక్ త్రైమాసిక సగటు బ్యాలెన్స్ అవసరం లేకుండా ప్రత్యేకమైన కరెంట్ ఖాతా ఉత్పత్తిని అందిస్తుంది, ఇది స్టార్టప్లు వారి ఆర్థిక నిర్వహణను సులభతరం చేస్తుంది.

అదనంగా, బ్యాంక్ నిపుణుల మార్గదర్శకత్వం వంటి మద్దతును అందిస్తుంది మరియు బ్యాంకింగ్ బేసిక్స్, ఈక్విటీ ఇన్ఫ్యూషన్, ESOPలు, సెగ్మెంట్–బేస్డ్ ఫండింగ్ మొదలైన వాటితో సహా ఆర్థిక నిర్వహణ చుట్టూ వర్క్షాప్లను నిర్వహిస్తుంది.

కార్యాచరణ సామర్థ్యాన్ని మరింతగా పెంచడానికి, బ్యాంక్ ప్రారంభ దశ స్టార్టప్లకు ఉచితంగా పేరోల్ మరియు హాజరు నిర్వహణ సేవలను అందిస్తుంది. ఈ అవగాహన ఒప్పందం స్టార్టప్లను శక్తివంతం చేయడానికి మరియు స్థిరమైన వృద్ధికి అవసరమైన సరైన వనరులు, మార్గదర్శకత్వం మరియు ఆర్థిక సాధనాలను అందించడం ద్వారా వ్యవస్థాపకతను వేగ వంతం చేయడానికి ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. కొత్త ఆలోచనలు వృద్ధి చెందగల మరియు దేశ పురోగతికి దోహద పడే శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం రెండు సంస్థలు కలిసి లక్ష్యంగా పెట్టుకున్నాయి



కార్స్ 24 చలాన్ నివేదికను విడుదల

## ది గ్రేట్ ఇండియన్ చలాన్ సంక్షోభం

హైదరాబాద్ : డ్రైవింగ్ను తరచుగా బాధ్యతగా కాకుండా హక్కుగా పరిగణించే దేశంలో, కార్స్ 24 యొక్క కొత్త నివేదిక ట్రాఫిక్ క్రమశిక్షణా రాహిత్యం ఎంత లోతుగా పాతుకుపోయిందో వెల్లడించింది. కంపెనీ యొక్క మొట్టమొదటి చలాన్ నివేదిక భారతదేశ రహదారి వాస్తవికత యొక్క స్పష్టమైన దృక్పథాన్ని అందిస్తుంది: ₹12,000 కోట్ల విలువైన ట్రాఫిక్ జరిమానాలు 2024 లోనే జారీ చేయబడ్డాయి, వీటిలో ₹9,000 కోట్లు చెల్లించబడలేదు.

ట్రాఫిక్ ఉల్లంఘనలు క్రమరాహిత్యాలు కాదు, నిత్యకృత్యంగా ఉన్న సాంస్కృతిక ప్రమాణాన్ని బహిర్గతం చేయడానికి ఈ నివేదిక సంఖ్యలను మించిపోయింది. గత సంవత్సరంలో 8 కోట్లకు పైగా చలాన్లు జారీ చేయబడ్డాయి, రోడ్డుపై ప్రతి రెండవ వాహనానికి దాదాపు ఒకటి. కఠినమైన నిబంధనలు ఉన్నప్పటికీ, అమలు వెనుకబడి ఉంది మరియు నిబంధనలను పాటించకపోవడం అభివృద్ధి చెందుతూనే ఉంది. కాగితంపై జరిమానాలు ఉన్నప్పటికీ, నివారణ బలహీనంగా ఉన్న వ్యవస్థను డేటా సూచిస్తుంది. ₹12,000 కోట్ల జరిమానాలు కేవలం ఆర్థిక సంఖ్య మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా ట్రాఫిక్ చట్టాలు ఎంత తరచుగా మరియు సులభంగా ఉల్లంఘించబడుతున్నాయో ప్రతిబింబించే అద్దం ఇది. ఓవర్లోడ్ చేయబడిన ట్రక్కుల నుండి హెల్మెట్ లేని రైడర్ల వరకు, నిబంధనల పట్ల పెరుగుతున్న నిర్లక్ష్యంను నొక్కి చెప్పే తీవ్రమైన కేసులను నివేదిక హైలైట్ చేస్తుంది. హర్యానాలో ఒక ట్రక్ యజమానికి 18 టన్నుల ఓవర్లోడ్ కోసం ₹2,00,500 జరిమానా విధించబడింది. బెంగళూరులో ఒక ద్విచక్ర వాహనదారుడు 475 ప్రత్యేక ఉల్లంఘనలలో ₹2.91 లక్షల జరిమానాలు వసూలు చేశాడు. గురుగ్రామ్లో, అధికారులు ట్రాఫిక్ జరిమానాల ద్వారా రోజుకు ₹10 లక్షలు వసూలు చేశారు, రోజుకు 4,500 కంటే ఎక్కువ చలాన్లను జారీ చేశారు. హెల్మెట్ ఉల్లంఘనలకు నోయిడా ఒకే నెలలో రూ3 లక్షల చలాన్లను జారీ చేసింది, ఇది అత్యంత ప్రాథమిక భద్రతా నిబంధనలను కూడా సామూహికంగా విస్మరిస్తున్నారనే వాస్తవాన్ని సూచిస్తుంది

"ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘన పౌర క్రమానికి వ్యతిరేకంగా నిశ్శబ్ద ఓటు. మనకు సురక్షితమైన నగరాలు కావాలంటే, భయం నుండి సమ్మతి నుండి గర్వం నుండి బాధ్యతకు సాంస్కృతిక మార్పు అవసరం." కార్స్ 24 సహ వ్యవస్థాపకుడు గజేంద్ర జాంగిద్ వ్యాఖ్యానించారు

## రూ. 480 కోట్లకు చేరుకున్న ఐస్ మేక్ ఆదాయం




హైదరాబాద్ : దాదాపు 50 కంటే ఎక్కువ వాణిజ్య మరియు పారిశ్రామిక శీతలీకరణ పరికరాల తయారీలో అగ్రగామిగా ఉన్న ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ , మార్చి 31, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు పూర్తి సంవత్సరానికి బలమైన ఆర్థిక ఫలితాలను నివేదించింది. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ తమ కార్యకలాపాల నుండి రూ. 180.82 కోట్ల ఏకీకృత ఆదాయాన్ని నివేదించింది, ఇది చివరి త్రైమాసికానికి 24లో రూ. 140.14 కోట్ల నుండి సంవత్సరానికి 26.76% బలమైన పెరుగుదలను సూచిస్తుంది. ఇది గత త్రైమాసికంతో పోలిస్తే ఈ త్రైమాసికం లో 29.02% వృద్ధి నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో ఈమిడిఊటి రూ. 21.85 కోట్లుగా ఉంది, గత సంవత్సరం ఇదే కాలంలో అది రూ. 20.93 కోట్లు. అయితే, అధిక ఇన్పుట్ ఖర్చుల కారణంగాఈబిఐడిఊ మార్జిన్ 14.93% నుండి 12.08%కి తగ్గింది. ఈ త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం రూ. 11.66 కోట్లు గా నిలిచింది మార్చి 31, 2025 తో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి, ఐస్ మేక్ రూ. 480.42 కోట్ల కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయాన్ని సాధించింది, ఇయర్ ఆన్ ఇయర్ 26.76% పెరుగుదల నమోదు చేసింది.

2025లో మేము బలమైన ఆదాయ వృద్ధిని సాధించి దాదాపు రూ. 480 కోట్లకు చేరుకున్నప్పటికీ, మొదటి 9 నెలల్లో కొన్ని ఉత్పత్తి ఆర్డర్ నిర్వహణలో ఆలస్యం కారణంగా మేము మా అంతర్గత మైలురాయి రూ. 500 కోట్లను చేరుకోలేకపోయాము . ఇప్పటికే లెక్కించబడిన ఇన్పుట్ ఖర్చులు వంటివి లాభదాయకతను ప్రభావితం చేశాయి. ఈ ఎదురుదెబ్బలు ఉన్నప్పటికీ, మా కార్యకలాపాలు స్థిరంగా ఉన్నాయి. తుది డివిడెండ్ , దీర్ఘకాలిక వాటాదారుల విలువ మరియు స్థిరమైన వృద్ధికి మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. "అని చైర్మన్ % మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ పటేల్ అన్నారు.

## ఇనార్బిట్ మాల్లో డోరేమాన్ మీట్ & గ్రీట్




సైబరాబాద్ : సైబరాబాద్లోని ఇనార్బిట్ మాల్లో జరిగిన డోరేమాన్ మీట్ %ం% గ్రీట్ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించింది, వందలాది కుటుంబాలు , చిన్నారులకు మరపురాని జ్ఞాపకాలను ఇది తీసుకువచ్చింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో, పిల్లలు తామిష్టపడే పాత్రలు డోరేమాన్ మరియు నోబితాను దగ్గరగా కలిసే అరుదైన అవకాశాన్ని పూర్తిగా ఆస్వాదిం చారు. ఈ మీట్ & గ్రీట్ సెషన్లు చిరునవ్వులు, కౌగిలింతలు మరియు లెక్కలేనన్ని ఫోటోలతో నిండిపోయాయి.

**క్యారెక్టర్ మీట్ – గ్రీట్:** డోరేమాన్ మరియు నోబితాలు పలు ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకర్షించారు, అన్ని వయసుల అభిమానులను ఆనందపరిచారు. ఇంటరాక్టివ్ యాక్టివిటీ జోన్: సృజనాత్మకత మరియు బృంద కృషిని ప్రోత్సహించే కలరింగ్ స్టేషన్లు , సరదాగా నిండిన పజిల్–సాల్వింగ్ గేమ్లలో పిల్లలు నిమగ్నమై ఉన్నారు.

**టిమ్ హార్టన్స్ చే డోనట్ డెకర్ వర్క్షాప్:** వారాంతానికి రుచికరమైన సృజనాత్మక మలుపును జోడిస్తూ, టిమ్ హార్టన్స్ ఒక ఆచరణాత్మక డోనట్ డెకర్ వర్క్షాప్ను నిర్వహించారు. పిల్లలు తమ సొంత డోనట్లను రంగురంగుల టాపింగ్స్తో అలంకరించుకునే అవకాశం ఇక్కడ లభించింది. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు, మాల్లో అత్యంత ఆకర్షణీయమైన కుటుంబ–స్నేహపూర్వక వారాంతాల్లో ఒకటిగా దీనిని నిలిపారు.

## డిస్కవరీ ఛానల్లో కోకా-కోలా ఇండియా 'మైదాన్ సాఫ్'




న్యూఢిల్లీ : ప్రపంచంలో అతిపెద్ద ఆధ్యాత్మక కార్యక్రమంలలో ఒకటైన మహా కుంభ్ 2025లో వ్యర్థాల నిర్వహణ మరియు రీసైక్లింగ్ను పునర్నిర్వచించటంలో సహాయపడిన కోకా–కోలా ఇండియా యొక్క ప్రతిష్టాత్మక కార్యక్రమం 'మైదాన్ సాఫ్' గురించి , మే 19, 2025న సాయంత్రం 7 గంటలకు డిస్కవరీ ఛానెల్లో మరియు డిస్కవరీం లో మే 20 వ తేదీన డాక్యుమెంటరీ ప్రసారం కానుంది. ప్రయాగ్రాజ్లోని కుంభమేళా మైదానంలో చిత్రీకరించబడిన ఈ డాక్యుమెంటరీ, సాంకేతికత, భాగస్వామ్యాలు మరియు ఉద్దేశ్యంపై ఆధారపడి ప్రపంచంలోని అతిపెద్ద కార్యక్రమాలలో ఒకటైన కోకా–కోలా ఇండియా యొక్క ఆన్–గ్రౌండ్ ప్రయత్నాలను ఒడిసి పడుతుంది.

"ఉద్దేశ్యాన్ని ప్రభావంగా మార్చడంలో మా నిబద్ధతను మైదాన్ సాఫ్ ప్రతిబింబిస్తుంది" అని కోకా–కోలా ఇండియా – నైరుతి ఆసియా కోసం ప్రజా వ్యవహారాలు, కమ్యూనికేషన్లు మరియు సస్టైనబిలిటీ ఉపాధ్యక్షురాలు దేవయాని ఆర్ఎల్ రాణా అన్నారు. "మరింతగా పునర్వినియోగపరచదగిన ప్యాకేజింగ్ను రూపొందించడం, పదార్థాల వినియోగాన్ని పెంచడం , విస్తృత స్థాయిలో సేకరణకు మద్దతు ఇవ్వడం అనే మా లక్ష్యాల కోసం మేము పని చేస్తున్నప్పుడు, మైదాన్ సాఫ్ వంటి కార్యక్రమాలు స్థానికంగా మరియు సాంస్కృతికంగా అవగాహన పెంచడానికి సహాయపడతాయి" అని అన్నారు.

"మార్పును ప్రేరేపించటం లో కథనం యొక్క శక్తిని మేము నమ్ముతాము" అని వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ దక్షిణాసియా ప్రకటనల ఆదాయాల అధిపతి తనజ్ మెహతా అన్నారు. "మైదాన్ సాఫ్ ప్రచారం సాంస్కృతిక వారసత్వం, సమాజ భాగస్వామ్యం , ఆధునిక పర్యావరణ పరిరక్షణ పద్ధతులు కలిసి వచ్చినప్పుడు ఏమి సాధించవచ్చనే దానికి ఒక బలమైన నిదర్శనం.." అని అన్నారు.

ఈ డాక్యుమెంటరీలో మహా కుంభ్ 2025లో స్పెషల్ డ్యూటీలో ఉన్న ఐఏఎస్ అధికారిణి ఆకాంక్ష రాణా కనిపిస్తారు, ఆమె మాట్లాడుతూ "ప్రతిరోజూ, దాదాపు 1 నుండి 2 కోట్ల మంది కుంభ్ను సందర్శించేవారు, 500 నుండి 600 మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను ఉత్పత్తి చేసేవారు. కోకా–కోలా ఇండియా వంటి ప్రైవేట్ కంపెనీలు ముందుకు వచ్చి ఇంతటి భారీ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడం సంతోషంగా వుంది. బాధ్యతాయుతమైన ప్రవర్తనా మార్పును ప్రోత్సహించడంలో మరియు వ్యర్థాల పునర్వినియోగాన్ని ప్రోత్సహించడంలో వారి సహకారం ఈ కుంభ్ను మరింత పర్యావరణ హితంగా చేయడానికి గణనీయంగా సహాయపడింది" అని అన్నారు.

## హైదరాబాద్ సిటీ పోలీసులతో హెచ్ ఎం ఎస్ ఐ సమ్మర్ క్యాంప్

హైదరాబాద్ : ప్రతి రోజూ, అనేకర్కెదు చక్రాల వాహనదారులు వాహనదారులతో నిండిన రహదారులపైకి వస్తుంటారు ఎ అలెర్ట్నెస్, అవగాహన మరియు ట్రాఫిక్ నియమాల పాటన వ్యక్తిగతంగా మరియు సమాజపరంగా సురక్షితంగా ఉండేందుకు ఎంతో అవసరం. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం లేదా జాగ్రత్తగా ఉండటం ఎ ఇవన్నీ ఒక అలవాటు మాత్రమే కాకుండా, సమిష్టిగా కాపాడాల్సిన బాధ్యత కూడా. ప్రతి వాహనదారు రహదారులను మరింత సురక్షితంగా మార్చడంలో కీలక పాత్ర పోషించాలి.

హోండా మోటార్సైకిల్ %ం% స్కూటర్ ఇండియా కు రోడ్ సేఫ్టీ ఒక ఫార్మాలిటీ కాదు ఎ అది వారి మిషన్. కేవలం అవగాహన కల్పించడమే కాకుండా, భద్రతా చర్యలను వ్యక్తుల దైనందిన జీవితాల్లో భాగం చేయడమే లక్ష్యంగా తీసుకుంటోంది, ముఖ్యంగా యువతలో. 2050 నాటికి రోడ్డుప్రమాదాల మరణాల శూన్యస్థాయిని లక్ష్యంగా పెట్టుకున్న తమ గ్లోబల్ విజన్తో, హోండా మోటార్సైకిల్ %ం% స్కూటర్ ఇండియా గ్రామీణ స్థాయిలో క్యాంపెయిన్లు, అవగాహన సెషన్లు మరియు శిక్షణల ద్వారా బాధ్యతగల రోడ్ వినియోగదారుల తరం తయారు చేస్తోంది.

నగర చౌరస్తాల నుండి పాఠశాల ప్రాంగణాల వరకు, హెచ్ఎంఎస్ఐ తన స్థిరమైన రోడ్డు భద్రతా విద్యా కార్యక్రమాల ద్వారా ఇప్పటికే 97 లక్షల మందికి పైగా ప్రజలను జాగృతం చేసింది. దేశవ్యాప్తంగా 10 ట్రాఫిక్ శిక్షణ ఉద్యానవనాలు మరియు 6 భద్రతా డ్రైవింగ్ విద్యా కేంద్రాలను ఇది స్వీకరించింది. ప్రతి వ్యక్తికి, ప్రతి పాఠానికి, ప్రతి ప్రయాణానికి భద్రతా సంస్కృతిని పెంపొందించడంలో ఇది భాగస్వామి అవుతోంది.

ఈ అభియానంలో భాగంగా, హెచ్ఎంఎస్ఐ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ ట్రైనింగ్ పార్క్లో 6 రోజుల వేసవి శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 10 నుండి 15 ఏళ్ల మధ్య వయసున్న 750 మందికి పైగా పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది కేవలం పాల్గొనడమే కాదు, రోడ్లపై ప్రాణాలను కాపాడే నిర్ణయాలను అర్థం చేసుకునే తొలి అడుగుగా నిలిచింది.



# ఇండోనేసియాలో బద్ధలైన అగ్నిపర్వతం

## 6 కి.మీ. ఎత్తుకు ఎగసిన బూడిద

పడాంగ్: తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకి-లకి అగ్నిపర్వతం సోమవారం బద్దలైంది. ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లెవొటోబి లకిలకిలో విస్ఫోటనాలు ఏర్పడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతం నుంచి దాదాపు 6 కి.మీ ఎత్తుకు మందంపాటి బూడిద ఎగసిపడుతున్నట్లు తెలిపారు. సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని.. మాస్కులు ధరించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

"అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. త్వరగా గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నాం" అని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతంలో బూడిద ఇప్పటికీ ఎగసిపడుతోందని.. పెద్ద మొత్తంలో మరిన్ని విస్ఫోటనాలు సంభవించే అవకాశం ఉందని ఇండోనేసియా జియోలాజికల్ ఏజెన్సీ అధిపతి ముహమ్మద్ వాఫిద్ పేర్కొన్నారు. ఈ సమయంలో వర్షాలు పడితే అగ్నిపర్వతం చుట్టూ ఉన్న ప్రాంతాలకు సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అన్నారు.



# ఈ దేశం ధర్మశాల కాదు

- శ్రీలంక పౌరుని పిటిషన్ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- గతంలో ఎల్ టి టిఈ తో సంబంధాలున్నాయనే అనుమానంతో పిటిషనర్ అరెస్టు
- తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ తాజా పిటిషన్
- విచారణ జరిపిన న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం



న్యూఢిల్లీ: ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి ఈ దేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం తో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్పై న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక కట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో స్థిరపడ్డారని, ఇప్పటికి మూడేళ్లుగా తాను నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ ప్రక్రియ మొదలు కాలేదని చెప్పారు.

దీనిపై జస్టిస్ దత్తా స్పందిస్తూ.. "ప్రపంచంలోని శరణార్థులందరికీ ఇండియా ఆతిథ్యం ఇవ్వాలా? ఇప్పటికే 140 కోట్ల జనాభాతో ఉన్నాం. విదేశీయులందరికీ ఇక్కడ ఆశ్రయం ఇవ్వడానికి ఇదేమీ ధర్మశాల కాదు" అని అన్నారు. ఇందుకు ప్రతిగా పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదన వినిపిస్తూ, ఈ అంశం రాజ్యాంగంలోని 21, ఆర్టికల్ 19 కిందకు వస్తుందన్నారు. దీనిపై జస్టిస్ దత్తా మాట్లాడుతూ, పిటిషనర్ను చట్టప్రకారమే కస్టడీలోకి తీసుకున్నందున అతని నిర్బంధం ఆర్టికల్ 21ని ఉల్లంఘించినట్టు కాదన్నారు. ఆర్టికల్ 19 అనేది భారత పౌరులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. "ఇక్కడ సెటిల్ కావడానికి మీకున్న హక్కు ఏంటి?" అని కోర్టు ప్రశ్నించింది. అతను శరణార్థి అని, అతని ప్రాణాలకు శ్రీలంకలో ప్రమాదం ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించగా, మరో దేశానికి వెళ్లండి అంటూ ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్ను కొట్టివేసింది.

# మౌనం విపత్కరం

- జైశంకర్ పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు
- పాక్ పై దాడికి ముందే ఆ దేశానికి సమాచారం ఇవ్వడం నేరం
- ఈ పని చేసిన విషయాన్ని విదేశాంగ మంత్రి బహిరంగంగానే అంగీకరించారు
- ఫలితంగా ఎన్ని విమానాలను భారత్ కోల్పోయిందని రాహుల్ డిమాండ్
- మంత్రి వ్యాఖ్యలను రాహుల్ వక్రీకరించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండన
- దౌత్య ప్రతినిధుల బృందాలు విదేశాలకు వెళ్తున్న తరుణంలో రాహుల్ వ్యాఖ్యలేంటన్న బిజేపి



న్యూఢిల్లీ: కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ పై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ విమర్శల పర్వం కొనసాగుతోంది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడానికి ముందు కేంద్రం ఆ సమాచారాన్ని పాక్కు తెలియజేయడం తప్పదమే కాకుండా, నేరమని అన్నారు. "విదేశాంగ మంత్రి నిశ్శబ్దం కేవలం సమాచారాన్ని వెల్లడించడం కాదు, అది విపత్కరం" అని రాహుల్ తాజా ట్వీట్లో పేర్కొన్నారు. గతంలో అడిగిన ప్రశ్ననే మళ్లీ అడుగుతున్నానని, పాకిస్తాన్కు ముందుగానే సమాచారం తెలిసినందు వల్ల మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? ఇది తప్పిదం కాదు, నేరం, దేశానికి నిజం తెలియాలి అని ఆ ట్వీట్లో రాహుల్ విదేశాంగ మంత్రిని ప్రశ్నించారు. రాహుల్ విమర్శలపై బీజేపీ వెంటనే స్పందించింది. మంత్రి వ్యాఖ్యలను విపక్ష నేత వక్రీకరిస్తున్నారని, ఆయన ఇలాంటి ప్రశ్నలు వేస్తున్న సమయం చూస్తే దురుద్దేశంతోనే ఆరోపణలు చేస్తున్నారనే విషయం అవగతమవుతుందని తప్పుపట్టింది.

జైశంకర్ మీడియాతో మాట్లాడినప్పటి వీడియోను రాహుల్ గాంధీ గత శనివారంనాడు షేర్ చేశారు. "ఆపరేషన్ ప్రారంభంలో పాకిస్తాన్కు మెసేజ్ పంపాం. ఇన్ఫ్రాస్ట్రక్చర్ మీద దాడి చేస్తామే కానీ మిలటరీ మీద కాదని చెప్పాం. అందువల్ల మిలట్రీ ఈ విషయంలో జోక్యానికి దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. అయితే మంచి మాటలు చెవికెక్కని విధానాన్నే వాళ్లు ఎంచుకున్నారు" అని చెబుతున్నట్టుగా ఉన్న వీడియోను రాహుల్ షేర్ చేశారు. దాడికి ముందే పాకిస్తాన్కు సమాచారం ఇవ్వడం నేరమని, భారత ప్రభుత్వం ఈ పని చేసిన విషయాన్ని విదేశాంగ మంత్రి బహిరంగంగానే అంగీకరించారని రాహుల్ పేర్కొన్నారు. ఫలితంగా ఎన్ని విమానాలను భారత్ కోల్పోయిందో చెప్పాలని ప్రశ్నించారు.

ఇదే వీడియోను రాహుల్ సోమవారంనాడు రీపోస్ట్ చేశారు. "మరోసారి అడుగుతున్నాను. పాకిస్తాన్కు సమాచారం తెలియడం వల్ల మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? ఇది తప్పుకాదు, నేరం, దేశం నిజం తెలుసుకోవాలనుకుంటోంది" అని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేర సైతం రాహుల్ ఆరోపణలను తిరిగి ప్రస్తావిస్తూ, పాక్కు ముందుగానే సమాచారం ఇవ్వడాన్ని ప్రశ్నించారు. విదేశాంగ మంత్రికి, పాకిస్తాన్కు మధ్య ఎలాంటి సంబంధం ఉందని నిలదీశారు. ఇది దౌత్యం కాదని, గూఢచర్యం అని అన్నారు. పాక్కు ముందే సమాచారం ఇచ్చామని జైశంకర్ చెప్పడం అందరికీ తెలుసునని, ఇప్పుడు దాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఉగ్రశిబిరాలపై దాడి చేస్తామని ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల మసూద్ అజహర్, హాఫీజ్ సయీద్ వంటి ఉగ్రవాదులు దాడుల నుంచి తప్పించుకున్నారా? అని ప్రశ్నించారు. దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి తప్పనిసరిగా సమాధానం చెప్పాలన్నారు.

**విదేశాంగ శాఖ ఖండన**

కాగా, మంత్రి జైశంకర్ మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో ఖండించింది. పాకిస్తాన్కు మొదట్లోనే హెచ్చరించామని ఈఏఎం చెప్పిందని, అంటే ఆపరేషన్ సింధూర్ ప్రారంభమైన తర్వాత మొదట్లో ఆ మాట అన్నట్టు చాలా స్పష్టంగా తెలుస్తుందని వివరించింది. కాగా, ఫ్యాక్ట్ చెక్ వింగ్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సైతం ఈ వాదనను సమర్థించింది. మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించారని వ్యాఖ్యానించింది. ఇలాంటి తప్పుడు సమాచారం నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# పాక్ టార్గెట్‌లో గోల్డెన్ టెంపుల్

### గీత కూడా పడనివ్వని భారత ఆర్మీ - ఆపరేషన్ సిందూర్ అనంతరం అక్కసుతో టార్గెట్

### పాక్ డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించగా.. తిప్పికొట్టిన భారత్



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్లో అమృత్సర్లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు

మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. "పాక్కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారు" అని మేజర్ జనరల్ వెల్లడించారు.

'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం పాక్లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్ను భారత్పై ప్రయోగించింది. మన ఎస్-400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్ట్రన్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

# నోటికొచ్చినట్టు మాట్లాడి.. మొసలి కన్నీళ్లా..

- కర్నల్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రికి సుప్రీం చీవాట్లు
- మంత్రి క్షమాపణలను తాము అంగీకరించలేమన్న ధర్మాసనం
- మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోంది" అని ఆగ్రహం
- ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరపాలని ఆదేశం
- న్యాయ విచారణను తప్పించుకునేందుకు నటిస్తున్నారు



దిల్లీ: ఆర్మీ అధికారిణి కర్నల్ సోఫియా ఖురేషి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ విషయంలో ఆయన క్షమాపణలను అంగీకరించలేమన్న అత్యున్నత న్యాయస్థానం.. మంత్రి వ్యాఖ్యలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరపాలని ఆదేశించింది. అయితే, ప్రస్తుతానికి ఆయన అరెస్టుపై స్టే విధించింది."క్షమాపణలు ఎక్కడ చెప్పారు? ఎలా చెప్పారు? సారీ చెబుతున్నప్పుడు అందులో కొంత అర్థం ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు నటిస్తారు. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారుస్తారు. ఇందులో మీ క్షమాపణ ఎలాంటిది. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న అభ్యంతరం ఏంటీ?" అని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. "మీరో ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రతీ పదాన్ని ఆచితూచి మాట్లాడాలి. మీ వీడియోను మేం చూశాం. చాలా అభ్యంతరకరంగా మాట్లాడారు. మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోంది" అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం మంత్రి వ్యాఖ్యలపై విచారణ కోసం మంగళవారం ఉదయం 10 గంటల్లోపు సిట్ను ఏర్పాటు చేయాలని మధ్యప్రదేశ్ డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్రానికి చెందని ముగ్గురు ఐపీఎస్లు అందులో ఉండాలని, వారిలో ఒకరు ఎస్పీ ర్యాంక్ కలిగిన మహిళా అధికారి ఉండాలని సూచించింది. అయితే, ప్రస్తుతానికి అరెస్టు నుంచి మినహాయింపు కల్పించిన కోర్టు.. విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది.పాకిస్థాన్తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆమెను విజయ్ షా 'ఉగ్రవాదుల సోదరి'గా పేర్కొనడంపై దుమారం రేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు.. ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ మంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయన క్షమాపణలు చెప్పాలని గత విచారణలో న్యాయస్థానం ఆదేశించింది.

# గాజా మొత్తాన్ని స్వాధీనం చేసుకుంటాం

### ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వెల్లడి



గాజా: గాజా మొత్తాన్ని తమ అధీనంలోకి తీసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య ఉద్రిక్తతల వేళ గాజాలో మరోసారి దాడుల తీవ్రతను పెంచిన నేపథ్యంలో ప్రధాని నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. దౌత్య కారణాలకు లోబడి గాజాలో క్షామాన్ని నివారించాల్సి అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. "మా పోరాటం తీవ్రస్థాయిలో ఉంది. మేం పురోగతి సాధిస్తున్నాం. ఆ ప్రాంతం మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకుంటాం. ఇందులో వెనక్కి తగ్గేదేలేదు. విజయం సాధించాలంటే.. మనల్ని అడ్డుకోలేరనే విధంగా వ్యవవహరించాలి" అని టెలిగ్రామ్ వేదికగా నెతన్యాహు ఒక వీడియోను పోస్టు చేశారు.

మరోసారి ఇజ్రాయెల్ గాజాపై దాడుల తీవ్రతను పెంచింది. శనివారం అర్ధరాత్రి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పలు నివాసాలు, శిబిరాలపై వైమానిక దాడులు జరిపింది. ఖాన్యూనిస్లో 29 మంది, ఉత్తర గాజాలో 48 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 26మంది.. మొత్తంగా 103 మంది మరణించారని స్థానిక ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులను తీవ్రం చేసినట్లు ఇటీవల నెతన్యాహు వెల్లడించిన సంగతి తెలిసిందే.

తాజాగా గాజాలోని రెండో అతి పెద్ద నగరమైన ఖాన్ యూనిస్, సమీప ప్రాంతాలను ఖాళీ చేయాలని స్థానిక ప్రజలకు ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా ఆదేశాలు ఇచ్చింది. వాటిని ప్రమాదకరమైన పోరాట ప్రాంతాలుగా పరిగణిస్తునట్లు పేర్కొంది. మరోవైపు దోహాలో జరుగుతున్న చర్చల్లో హమాస్ బహిష్కరణ అంశాన్ని ఇజ్రాయెల్ తెరపైకి తీసుకొచ్చిందని తెలుస్తోంది. యుద్ధం శాశ్వతంగా ఆగాలంటే గాజా పాలన నుంచి హమాస్ వైదొలగాలని, ఆయుధాలు అప్పగించాలని, ఆ సంస్థ ఉగ్రవాదులంతా ఇతర దేశాలకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ డిమాండ్ చేస్తోంది. అయితే గాజా నుంచి వెళ్లడానికి, ఆయుధాల అప్పగింతకు తాము సిద్ధంగా లేమని హమాస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇటీవల పశ్చిమాసియా పర్యటనకు వెళ్లిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గాజా గురించి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. గాజాలోని పాలస్తీనియన్లు ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్.. దానిని అమెరికా నియంత్రణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "గాజా ఫొటోలను చూశాను. అక్కడ ఒక్క భవనమూ లేదు. అన్నీ కుప్పకూలాయి. ఆ శిథిలాల కిందే ప్రజలు ఉంటున్నారు. ఇది అంగీకారయోగ్యం కాదు. గాజాను అమెరికా తీసుకోవాలని అనుకుంటున్నాను. స్వేచ్ఛా మండలంగా దాన్ని మలచాలి. గాజాకు సంబంధించి నాకు మంచి ఆలోచనలు ఉన్నాయి" అని పేర్కొన్నారు.

# భారత్‌తో వాణిజ్య సమస్యలు పరిష్కరించుకుంటాం

### బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం వెల్లడి - ఇప్పటికే బంగ్లాదేశ్ దిగుమతులపై భారత్ ఆంక్షలు

### ఇరుదేశాల మధ్య చర్చలుకోరుకుంటున్నామన్న బంగ్లా వాణిజ్య సలహాదారు



ఢాకా : భారత్లోని ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చే సరకులపై బంగ్లాదేశ్ విధించిన ఆంక్షలకు ప్రతిగా.. ఇండియా ఆ దేశ దిగుమతులపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్తో నెలకొన్న వాణిజ్య సమస్యలను పరిష్కరించుకుంటామని మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు బంగ్లా వాణిజ్య సలహాదారు షేక్ బషీరుద్దీన్ విలేకరులతో మాట్లాడారు.

'భారత్ తీసుకున్న చర్యలకు సంబంధించి మాకు ఇంకా అధికారిక సమాచారం రాలేదు. వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటాం. ఏమైనా సమస్యలు ఉంటే చర్చలతో వాటిని పరిష్కరించుకొంటాం. అఖౌరా, డాకి పోర్టులతో పాటు కొన్ని సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి పలు నిర్ణయాలను భారత్ తీసుకున్నట్లు వార్తల ద్వారా తెలిసింది. ఇది రెండు దేశాలకు మంచి విషయం. వస్త్ర పరిశ్రమలో భారత్ అగ్రస్థానంలో ఉందని మేము భావిస్తున్నాం. అయినప్పటికీ.. ఆయా ఉత్పత్తులు మా దేశం నుంచి ఎగుమతి అవుతున్నాయి. ఇది మా సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. భారత్- బంగ్లాలు పొరుగుదేశాలు. సహజంగానే వాణిజ్యం, రవాణా వంటి వాటిల్లో పోటీ ఉంటుంది. ఈ క్రమంలోనే కొన్ని సార్లు మేము పరిమితులు విధిస్తాం. భారత్ కూడా అలాగే చేస్తోంది. వాణిజ్య ప్రక్రియలో ఇది భాగం మాత్రమే. ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే ఇరుదేశాలు చర్చలతో పరిష్కరించుకుంటాయి' అని ఆయన పేర్కొన్నారు.

గత నెలలో భారత్ నుంచి వచ్చే సరకులపై బంగ్లా ఆంక్షలు విధించింది. దీనికి ప్రతిస్పందనగా.. బంగ్లాదేశ్ నుంచి దిగుమతులపై న్యూదిల్లీ ఆంక్షలు విధించింది. అందులో అక్కడి నుంచి దిగుమతయ్యే రెడీమేడ్ దుస్తులు, శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, కార్బొనేటెడ్ డ్రింక్స్, పత్తి, నూలు వ్యర్థాలు, ప్లాస్టిక్, పీవీసీ వస్తువులు, కలప ఫర్నీచర్ తదితరాలు ఉన్నాయి. ఈ సరకులను కోల్కతా నౌకాశ్రయం, ముంబయిలోని జవహర్లాల్ నెహ్రూ నౌకాశ్రయం నుంచి మాత్రమే దేశంలోకి అనుమతిస్తారు. అయితే, బంగ్లా నుంచి దిగుమతయ్యే చేపలు, ఎల్పీజీ, వనస్పతి, కంకర వంటి వాటికి ఈ ఆంక్షలు వర్తించవని భారత్ స్పష్టం చేసింది.

# జమ్ముకశ్మీర్ పై మాట్లాడే అర్హత ఏ దేశానికీ లేదు

### భారత్, పాకిస్థాన్ల మధ్య సంఘర్షణ ఎల్లప్పుడూ సంప్రదాయ విధానంలోనే ఉంది

### అణు దాడుల పై దాయాది నుంచి ఎటువంటి సంకేతాలు రాలే - విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ .



న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ల మధ్య సంఘర్షణ ఎల్లప్పుడూ సంప్రదాయ విధానంలోనే ఉందని, అణు దాడుల గురించి దాయాది నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ గురించి విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయీ సంఘానికి మిస్రీ వివరించారు. కాల్పుల విరమణ నిర్ణయం ద్వైపాక్షిక స్థాయిలోనే తీసుకున్నారని పునరుద్ఘాటించారు. ఈ వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనలను కొంతమంది ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తగా.. మిస్రీ ఈమేరకు స్పందించారు. "పహల్గామ్ దాడి ఘటనపై దర్యాప్తులో కీలక వివరాలు వెల్లడయ్యాయి. పాక్లోని సూత్రధారులతో ఉగ్రవాదులు సంభాషించినట్లు దర్యాప్తులో తేలింది. ఉగ్రవాదులు పాక్లో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. భారత్పై హింసను ప్రేరేపిస్తున్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదం గురించి భారత్ ఆందోళన చెందుతోంది. జమ్ముకశ్మీర్ సమస్యలపై మాట్లాడే అర్హత ఏ ఇతర దేశానికీ లేదు" అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

- వారం రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు
- హెచ్చరించిన వాతావరణ శాఖ

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః రానున్న వారం రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. రాగల 24 గంటల్లో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. బాపట్ల, నంద్యాల, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, వైయస్ఆర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. గంటకు 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. నేడు, రేపు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈరోజు కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్ పేట్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ములుగు, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# గిరిజనల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం
- నేడు దేశానికే వెన్నెముకగా మీరు కట్టిన ప్రాజెక్టులు
- నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతం
- ఎవరో వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారే కానీ అభివృద్ధి చేయలేదు
- ఈ ప్రాంత బిడ్డగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- పాలమూరు, నల్లమల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః పాలమూరు, నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంతడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లమల డిక్లరేషన్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అభివృద్ధిలో పాలమూరు ఎంతో వెనకబడిందని.. ఈ ప్రాంత అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని.. మీరు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయని ఉద్ఘాటించారు. నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని, ఎవరో వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారే కానీ అభివృద్ధి చేయలేదని చెప్పారు. రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనుల సమగ్రాభివృద్ధికి రూపొందించిన 10 అంశాలతో నల్లమల డిక్లరేషన్ను సీఎం రేవంతడ్డి , మంత్రులు ఆవిష్కరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు రూ.119 కోట్ల రుణాలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని తాను గర్వంగా చెప్పుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. పోడు రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని మండిపడ్డారు. గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్దే అని గుర్తు చేశారు. అచ్చంపేటలో ప్రతి రైతుకూ సోలార్ విద్యుత్ అందించి తీరుతామని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్తో ఆదాయం వచ్చేలా చేస్తామని తెలిపారు. తెలంగాణలో కోటి 35 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

పండిన సన్నబియ్యం ప్రతి పేదవాడికీ అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంతడ్డి చెప్పుకొచ్చారు. 50 లక్షల పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టామని, మహిళా సంఘాలను పెట్రోల్ బంక్లకు యజమానులను చేశామని అన్నారు. హైటెక్ సిటీలో తమ ఉత్పత్తులు అమ్ముకునేలా 3 ఎకరాలు కేటాయించామని పేర్కొన్నారు. మహిళలే ఆర్టీసీ బస్సు అద్దెకు తిప్పుకునేలా చేశామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎంత బాధ్యత ఉందో.. ఈ ప్రాంత బిడ్డగా నాకూ అంతే ఉంది. ఆనాడు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ధర్నాలు చేశారు. ఇప్పుడు త్వరగా నోటిఫికేషన్లు ఇవ్వవద్దని నిరుద్యోగులు కోరుతున్నారు. నిత్యావసర సరకుల ధరలు పెరగకుండా నియంత్రించడంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్. శాంతి భద్రతల విషయంలో దేశంలో మన రాష్ట్రం నంబర్ వన్. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో దేశంలో నంబర్ వన్. పాలమూరు బిడ్డలకు పరిపాలన చేతకాదని అన్న వారికి.. మనం నంబర్ వన్లో ఉండి గట్టి సమాధానం చెప్పాం. ఇదే సరిపోదు.. ఇంకా అభివృద్ధి పనులు చేయాలి. 54 ఏళ్ల క్రితం పాకిస్థాన్తో యుద్ధం చేసి.. ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఘనత ఇందిరమ్మది. ఇప్పటికీ ప్రతీ ఇంటిలో ఇందిరమ్మ అంటే అభిమానం. ఇందిరమ్మ పేరుతోనే ఈ పథకం తెచ్చాం. నల్లమల డిక్లరేషన్లో భాగంగా తండాలు, గూడాల్లో ఆరు లక్షల ఎకరాల్లో సోలార్ విద్యుత్ ద్వారా పంటలు పండించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతాం. మాకు మీ అండ ఉంది. సోషల్ మీడియాలో కొంతమంది చేస్తున్న విమర్శలు మాకు లెక్క కాదు. వారిని నేను పట్టించుకోను అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

## తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా

# దున్నేవాడిదే భూమి నినాదం

- ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం పథకాల ద్వారా చట్టాలుగా అమలు
- తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలి
- మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలి
- అచ్చంపేట బహిరంగ సభలో ప్రసంగించిన భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారని.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతున్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించబోతున్నామని తెలిపారు.



# గిరిజనుల హక్కులను సంరక్షిస్తాం

- నల్లమల్ల కష్టాలను తీర్చే నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి
- సమాజానికి, అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి చేపడుతున్నాం
- వెనుకబడిన ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందాలంటే వారికి ప్రత్యేక చట్టాలు ఉండాలి
- గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విభాగం ఉండాలని నాటి ప్రధాని నెహ్రూ..రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ యోచన
- ఆదిమ జాతుల కోసం ప్రత్యేక చట్టాలు చేసిన ఘనత వారిదే
- మంత్రి ధనసరి సీతక్క

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః నల్లమల్ల కష్టాలను కన్నీళ్లను తుడిచే నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి (అనసూయ)సీతక్క స్పష్టం చేశారు. సమాజానికి, అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నాగర్కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లమల డిక్లరేషన్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సీతక్క మాట్లాడారు. వెనుకబడిన ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందాలంటే వారికి ప్రత్యేక చట్టాలు ఉండాలి. అందుకే గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విభాగం ఉండాలని నాటి ప్రధాని నెహ్రూ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆదిమ జాతుల కోసం ప్రత్యేక చట్టాలు చేశారు. వారికి ప్రత్యేక హక్కులు కల్పించారు. గిరిజనుల అభివృద్ధి కోసం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేశారు. ఆదివాసీల భూ హక్కుల పరిరక్షణ కోసం సంరక్షణ చట్టాలు తెచ్చారు.ఎస్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పాలకులు ఎంతో కృషి చేశారు. కానీ గత పది సంవత్సరాల కాలంలో ఐటీడీఏలను టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఐటీడీఏ ల్లో పాలకమండలు లేకుండా చేశారు.

ఐటీడీఏ లను నిర్వీర్యం చేసి గిరిజన చట్టాలకు తూట్లు పొడిచారు. గిరిజన భూములను కబ్జా చేశారు. కబ్జా కూరల నుంచి చెంచు భూములను విడిపించి వారికి భూములను అప్ప గిస్తున్నాము. కాంగ్రెస్ పంచిన పోడు భూములు బీడు భూములుగా మిగిలిపోవద్దని సంకల్పంతో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకాన్ని తీసుకొచ్చాం. గిరిజన భూములను సాగులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు. అడవి బిడ్డల కష్టాలు అనేకం.

ఒకప్పుడు ఐటీడీఏ చేతుల్లో 29 శాఖలు ఉండేవి. 29 శాఖలకు నోడల్ సంస్థగా ఐటీడీఏలు పనిచేసేవి. కెసిఆర్ సర్కార్ ఐటీడీఏ పరిధి ని కుదించి అన్యాయం చేసింది. అందుకే ఐటీడీఏలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మన్ననూరు ఐటీడీఏను పూర్తిస్థాయి ఐటిడిఏ గా మార్చాలని కోరుతున్నాను. గత ప్రభుత్వ లాక్కున్న భూములను తిరిగి అప్పగిస్తాం. గిరిజనుల హక్కులను సంరక్షిస్తాం. ఇందిరా గిరిజన వికాసంతో ఉత్పత్తి పెరగడంతో పాటు స్థానికులకు ఉపాధి లభిస్తోంది. ప్రతి గిరిజన మహిళ సంఘాల్లో చేరాలి. 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల వరకు మహిళలు మహిళా సంఘాల్లో చేరండి

ప్రభుత్వం ఇచ్చే వడ్డీ లేని రుణాలు పేదలు గిరిజనులకు ఆసరాగా ఉంటాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పిస్తాం. వెనుకబడ్డ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల దోపిడీ అత్యధికంగా ఉంది. ఆ దోపిడీ నిర్మూలించేందుకు పేదరిక నిర్మల సంస్థ పనిచేస్తుంది. 65 లక్షల మంది మహిళలను సైన్యంగా మార్చి సెర్ప్ పేదరిక నిర్మల కోసం కృషి చేస్తోంది. వెనుకబడ్డ దళితుల గిరిజనులు మహిళా సంఘాల్లో చేరాలి. సోలార్ పంపుసెట్లతోపాటు వాగులు వంకల మీద చిన్నచిన్న చెక్ డ్యాంల ను నిర్మించి గిరి పుత్రులకు అండగా ఉంటాం. గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి కి బాటలు వేసి ఇతర ప్రాంతాల కు దీటుగా తీర్చిదిద్దుతాం అని మంత్రి సీతక్క తెలిపారు.

## రేవంత్ ప్రభుత్వం అందాల పోటీల మీదే కాదు..

# అగ్నిప్రమాదాలపైనా కూడా దృష్టి సారించాలి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః పాతబస్తీలోని గుల్జార్హౌస్లో మే 18వ తేదీ తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగి 17 మంది మృతిచెందారు. ఈ ఘటనపై పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాద మృతుల కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. 17 మంది మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వం అందాల పోటీల మీదే కాదు.. అగ్నిప్రమాదాల మీద కూడా ఫోకస్ పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. అగ్నిప్రమాదంలో మరో ప్రాణం పోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తాను ఈ ఘటన గురించి రాజకీయంగా మాట్లాడటానికి ఇక్కడకు రాలేదని చెప్పారు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. రేవంత్ ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం ఇవ్వడం కాదని.. ప్రజల ప్రాణాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. బాధిత కుటుంబాలకు రేవంత్ ప్రభుత్వం రూ. 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే హోం మినిస్టర్గా ఉన్నారని.. ఆ ఘటన స్థలానికి వచ్చి ఉంటే అధికారులు ఇంకా బాగా పనిచేసేవారని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. వేసవి నేపథ్యంలో అగ్నిమాపక సిబ్బందితో ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. ఘటన స్థలానికి ఫైర్ ఇంజన్లు సకాలంలో వచ్చాయి కానీ వాటర్ లేదని బాధితులు చెబుతున్నారని అన్నారు. సిబ్బందికి సరైన మాస్కులు కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అంబులెన్స్లో ఆక్సిజన్ సిలిండర్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. హైదరాబాద్లో ఇదే అత్యంత భారీ అగ్ని ప్రమాదమని తెలిపారు. నిన్నటి రోజు అత్యంత దుర్భరమైన రోజుగా బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

# రేవంత్‌ది అసమర్థ పాలన

- ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే
- అమలు చేసే సంకల్పం లేదు
- సీఎం ప్రసంగంలో తెచ్చి పెట్టుకున్న ఆవేశం తప్ప, కంటెంట్ లేదు, కాంటెస్ట్ లేదు
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్‌రావు సెటైర్లు




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట దంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని హరీశ్రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టుకున్న ఆవేశం తప్ప, కంటెంట్ లేదు, కాంటెస్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవాటైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారని డబ్బా కొట్టుకున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారు అని హరీశ్రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటున్నందుకు.. కల్లాల దగ్గర పడిగావులు కాస్తూ కన్నీరు పెట్టుకుంటు న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు.

మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటుతున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నరని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నెల అనగలడని హరీశ్రావు సెటైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటున్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు.

దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటున్న పెట్టుబడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

# నిబద్ధతతో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

- అందువల్లే సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది
- ఆదిలాబాద్ డిపో, బస్ స్టేషన్ తనిఖీలు : ఆర్టిసీ ఎండీ సజ్జనర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఆదిలాబాద్ డిపో, బస్ స్టేషన్ ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సోమవారం తనిఖీ చేశారు. డిపో పరిధిలోని తిరుగుతున్న సర్వీసులు, ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలు, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రైవర్లు, కండక్టర్లతో పాటు గ్యారేజీ సిబ్బందితో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా అమలు తీరును ఆరా తీశారు. అలాగే బస్టాండ్ లోని ప్రయాణికులతో మచ్చటించారు. బస్ స్టేషన్ లో ఆర్టీసీ అందిస్తోన్న సేవలకు సంబంధించిన క్యూఆర్ కోడ్ తో కూడిన కీ చైన్ లను ప్రయాణికులకు అందజేశారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తుండటం వల్లే సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సంస్థ సమకూర్చుకుంటోందని చెప్పారు. గత మూడేళ్లలో 50 శాతం మేర కొత్త బస్సులను వాడకంలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా సంస్థ ప్లాన్ చేస్తోందని వివరించారు. ఆదిలాబాద్ లోని పర్యాటక ప్రాంతాలకు బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ అంశాలను దశలవారీగా పరిష్కరించేలా యాజమాన్యం చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.




# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చౌకబారు విమర్శలు సరికాదు

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః గుల్జార్ హౌస్‌లో 17 మంది మృతి చెందటం బాధాకరమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడారు. అగ్రిప్రమాద ఘటన వార్త తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి.. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. తాను అక్కడికి వెళ్తే అధికారులు డిస్ట్రబ్ అవుతారని ఆలోచన సీఎం చేశారు. అందుకే అధికారులు..మంత్రులను అలర్ట్ చేసి.. సహాయక చర్యలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి, ఎంత చేసినా... జరగాల్సిన ప్రాణ నష్టం జరిగిపోయింది. ప్రమాదం లో నా సన్నిహితుడి కుటుంబం కూడా ఉంది. ప్రమాద ఘటనా స్థలానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వచ్చాడు..బాధ్యత కదా..వచ్చాడు. కేంద్రమంత్రి...అవసరం ఐతే ప్రధాని తో మాట్లాడాలి...లేదంటే నేరుగా సీఎం కి ఫోన్ చేసి సూచనలు ఇవ్వచ్చు. కిషన్ రెడ్డి ఏం చేయాలి అనేది మానేసి...బురద జల్లే పని చేశారు. కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి.. గల్లి లీడర్ గా మాట్లాడారు..బాధ అనిపించింది. కిషన్ రెడ్డి ఆ టైప్ కాదు.. కానీ నిన్న అలా చేసి ఉండాల్సింది కాదు. నాక్కూడా ఆయనతో మంచి పరిచయం అయ్యింది. కేటీఆర్ చెప్పి పంపించి ఉంటాడు అని నాకో మిత్రుడు చెప్పారు. మోడీ చెప్తే వస్తాడు కానీ... కేటీఆర్ చెప్తే వస్తాడా అని అనుమానం వచ్చింది. 17 మంది చనిపోవడం సాధారణ విషయం కాదు. సీఎం రేవంత్ కి కూడా 17 మంది బతికించాలి అనే ఉంటది.గుజరాత్ లో వంతెన కూలి 140 మంది చనిపోయారు...రాహుల్ గాంధీ ఏమన్నా అన్నాడా మోడిని. కిషన్ రెడ్డి భారత్ మాత యాత్ర చేశారు..మంచి యాత్ర కానీ పటాకులు కాలిస్తే ఇద్దరు చనిపోయారు. ట్యాంక్ బండ్ లో పడి చనిపోయాడు ఓ వ్యక్తి. అప్పుడు సీఎం రేవంత్.. అయ్యో పాపం అని వదిలేశాడు కానీ కిషన్ రెడ్డి..ఎందయ్యా ఇది అనలేదు కదా..? సరిదిద్దల్సింది పోయి.. ఇలా విమర్శలు చేయడం ఏంది..? సీఎం కి ఫోన్ చేసి సమస్యలు ఉంటే చెప్పాల్సింది. చర్లపల్లి రైల్వే స్టేషన్ మోడీ ఆన్ లైన్ లో ఓపెన్ చేశారు. వర్షం వస్తే రేకులు ఎగిరిపోయాయి. సీఎం రేవంత్ విమర్శ చేశాడా..? బాధ్యతగా సీఎం వ్యవహారం చేశారు.. కానీ మీరు బాధ్యత లేకుండా వ్యవహారం చేస్తున్నారు. కిషన్ రెడ్డి తపన ఎంతసేపు...రాజకీయం చేయాలని, ఆ ఆలోచన తప్పు. కేటీఆర్ చెప్తే కిషన్ రెడ్డి మాట్లాడారు అని ప్రచారం జరుగుతుంది. కిషన్ రెడ్డి విమర్శలు మానుకో... సర్వీస్ చేయడం నేర్చుకో అని జగ్గారెడ్డి హితవు పలికారు.

# సరస్వతీ పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

- భక్తుల తాకిడితో కుంభమేళాను తలపిస్తున్న కాళేశ్వరం
- 6వ రోజుకు చేరుకున్న సరస్వతి పుష్కరాలు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః సరస్వతీ పుష్కరాలకు పోటెత్తిన భక్తులు. భక్తుల తాకిడితో కుంభమేళాను తలపిస్తున్న కాళేశ్వరం. సోమవారం ఉదయం నుండే పుష్కర స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటుంన్నారు. ఉదయం నుండే వేలాదిగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి తరలివస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భక్తులు తెల్లవారుజామునే చేరుకుంటున్నారు. కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోతోంది. ప్రధాన ఘాట్లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్రమయంగా మారాయి. ఇది కుంభ మేళాను తలపించేలా ఉంది. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం నాటితో ఐదవ రోజుకు చేరుకున్న సరస్వతి పుష్కరాలు.

# కాళేశ్వరం కమిషన్‌లో బిగ్ ట్విస్ట్..

- కాళేశ్వరం కమిషన్ గడువు మరో రెండు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు
- మే 31తో ముగియనున్న కాళేశ్వరం కమిషన్ పదవీ కాలం
- బహిరంగ విచారణను ముగించినట్లు ప్రకటించిన కమిషన్ వర్గాలు
- విచారణ గడువును జూలై 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కాళేశ్వరం కమిషన్లో బిగ్ ట్విస్ట్ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ గడువు మరో రెండు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మే 31తో కాళేశ్వరం కమిషన్ పదవీ కాలం ముగియనుంది. బహిరంగ విచారణను ముగించినట్లు కమిషన్ వర్గాలు ప్రకటించాయి.

కాళేశ్వరం కమిషన్ విచారణ గడువును జూలై 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. రాజకీయ నాయకుల విచారణ లేకుండానే నివేదిక ఇచ్చేందుకు కమిషన్ సిద్ధమైంది. పీసీ ఘోష్ కమిషన్ పదవీ కాలం పెంపుతో మళ్లీ విచారణ కొనసాగించే అవకాశం ఉంది.

కేసీఆర్, హరీష్ రావు, ఈటెల రాజేందర్ ను విచారించేందుకే కాళేశ్వరం కమిషన్ పదవీ కాలం పొడిగించారంటున్న ఇరిగేషన్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం కమిషన్ గడువును ఈ నెల 31 వరకు తెలంగాణ ప్రభుత్వం పొడిగించిన సంగతి తెలిసిందే. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్ల నిర్మాణంలో లోపాలపై విచారణ కోసం ప్రభుత్వం గత ఫిబ్రవరిలో కమిషన్ను నియమించగా, 100 రోజుల్లో నివేదిక సమర్పించాలని సూచించింది. ఆ తర్వాత క్రమంగా కమిషన్ గడువును పొడిగిస్తూ వచ్చింది. తాజాగా మరోసారి జూలై 31 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు.. కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిందని చెబుతున్నారు. బహిరంగ విచారణకు పొలిటికల్ లీడర్లను విచారణకు పిలువొద్దని కమిషన్ సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీంతో కేసీఆర్, హరీష్రావు, ఈటల రాజేందర్కు ఊరట లభించినట్లైంది. లీగల్ సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో వారిని విచారణకు పిలవకూడదని నిర్ణయం తీసుకుంది. డాక్యుమెంట్ ఆధారాలతో కమిషన్ ఫైనల్ రిపోర్ట్ ఇవ్వనుంది. దాదాపు 4వందల పేజీల రిపోర్ట్ను కమిషన్ తయారు చేసింది. ఈనెల 20 తర్వాత రిపోర్టు ఇవ్వనున్నట్లు తెలిసింది. కాగా.. అంతలోనే మరోసారి గడువు పొడిగించారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా


బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తుతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గాడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మూవీ టీం థియేట్రికల్ ట్రైలర్ ఏలూరు లో గ్రాండ్ గా లాంచ్ చేశారు. భారీ సంఖ్యలో అభిమానులు



## ట్రైలర్ లానే 'భైరవం' అద్భుతంగా అలరిస్తుంది- బెల్లంకొండ సాయి శ్రీనివాస్

ప్రేక్షకులు హాజరైన ఈ వేడుక చాలా సక్సెస్ ఫుల్ గా జరిగింది. కథాంశం గ్రామస్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీక అయిన పవిత్ర వారాహి ఆలయం చుట్టూ తిరుగుతుంది. రాష్ట్ర అండ్‌మెంట్ మంత్రికి ఆ ఆలయం భూములపై కన్నుపడి, వాటిని వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగించాలనే ప్రయత్నం చేస్తాడు. ఈ క్రమంలో గ్రామ శాంతి భంగం అవుతుంది. అప్పుడు ముగ్గురు స్నేహితులు కలసి, ఆలయాన్ని, దాని వారసత్వాన్ని రక్షించేందుకు బలంగా నిలబడతారు. వారి మధ్య ఉన్న బంధం, ధైర్యం గ్రామ ప్రజలకు ఆశను నింపుతుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్రలో వెర్సటాలిటీ చూపించి అదరగొట్టారు, ముఖ్యంగా శివ తాండవం సీక్వెన్స్ , చివరిలో వచ్చే యాక్షన్ సన్నివేశంలో అద్భుతంగా కనిపించారు. మంచు మనోజ్ ఇంటెన్స్ క్యారెక్టర్ కట్టిపడేశారు నారా రోహిత్ కూడా తన పాత్రను పవర్‌ఫుల్‌గా పోషించి ఆకట్టుకుంటారు. ఈ ముగ్గురు నటుల పర్ఫార్మెన్స్ అద్భుతంగా నిలిచింది, ప్రతి ఒక్కరికి సమానంగా స్కోప్ ఇచ్చిన దర్శకుడికి క్రెడిట్ దక్కుతుంది. ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై పాత్రలు పర్ఫెక్ట్‌గా వున్నాయి. హరి కె వేదాంతం కెమెరా వర్క్ సినిమాకు విజువల్ గ్రాండ్‌నెస్ తీసుకొచ్చింది. శ్రీ చరణ్ పాకాల ఇచ్చిన నేపథ్య సంగీతం ఎమోషన్ ని ఎలివేట్ చేసింది. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్, చిన్నా కె ప్రసాద్ ఎడిటింగ్ మరింత బలాన్ని ఇచ్చాయి. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ పవర్‌ఫుల్‌గా ఆకట్టుకున్నాయి. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పెన్ స్టూడియోస్ నిర్మాణ విలువలు ఉన్నంతగా వున్నాయి. యాక్షన్, ఎమోషన్స్ సమర్థంగా మేళవించిన ఈ ట్రైలర్, ఒక పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుందని సూచిస్తోంది. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అందరూ ట్రైలర్ ఎంజాయ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. ట్రైలర్ లానే సినిమా కూడా చాలా అద్భుతంగా ఉండబోతుంది. అందరూ సినిమాని సపోర్ట్ చేసి ఘన విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను.

## విజయ్ మిల్టన్ దర్శకత్వంలో పాల్ డబ్బా అరంగేట్రం




రఫ్ నోట్ ప్రొడక్షన్ తమ రాబోయే తమిళ-తెలుగు ద్విభాషా చిత్రం ప్రొడక్షన్ నం.5కి సంబంధించిన మరో ఆసక్తికరమైన అప్‌డేట్‌ను తెలియజేసింది. యువ నటుడు రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు ప్రసిద్ధ దర్శకుడు మరియు సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈ చిత్రంలో ప్రస్తుతం యువతలో సంచలనం సృష్టిస్తున్న మ్యూజిక్ సెన్సేషన్ పాల్ డబ్బా. ఈ ప్రాజెక్ట్‌తో ఆయన నటుడిగా అరంగ్రేటం చేస్తున్నారు. చెన్నై, తమిళనాడు నుంచి వచ్చిన అనీష్, తన మ్యూజిక్ పేరు పాల్ డబ్బాగా గుర్తింపు పొందాడు. రాపర్, సింగర్, సాంగ్ రైటర్ మరియు కొరియోగ్రాఫర్‌గా ఆయన బహుముఖ ప్రతిభ కలవాడు. 170CM, కాతు మేళ, అలాగే సోషల్ మీడియాలో వైరల్ అయిన గలాట (ఆవేశం నుంచి) వంటి పాటలతో ఆయన ఇండిపెండెంట్ మ్యూజిక్ ప్రపంచంలో తనదైన స్థానం సంపాదించుకున్నాడు. ప్రత్యేకమైన శైలి, ఆయన ఎనర్జిటిక్ ప్రదర్శన, మరియు ఆయన నిజాయితీతో కూడిన లిరిక్స్‌తో ఆయనకు విశేషమైన అభిమానులు ఉన్నారు. చిన్నప్పటి నుండి చల్లటి పాలను ఇష్టపడే అనీష్ తన పేరును "పాల్ డబ్బా" అనే ప్రత్యేకమైన పేరుగా మార్చుకున్నాడు. ఇప్పుడు తాజాగా ఆయన నటన రంగంలో అడుగుపెడుతూ ఈ చిత్రం ద్వారా ఓ కొత్త మరియు ప్రభావవంతమైన పాత్రలో కనిపించనున్నారు.

## "కలివి వనం" పోస్టర్ లాంచ్


ఏ ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి నిర్మాతలుగా రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించిన సినిమా కలివి వనం. ఈ చిత్రానికి జియల్ బాబు సినిమాటోగ్రాఫర్ చేయగా మదీన్ ఎస్ .కె సంగీతం ఎడిటర్ చంద్రమౌళి మాటలు కోటగల్లి కిషోర్ అందించారు. నాటి నటులుగా రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం



సత్యనారాయణ, మహేంద్రనాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించగా హీరోయిన్‌గా నాగదుర్గ ఈ చిత్రం ద్వారా తోలి పరిచయం కానున్నారు. కాసర్ల శ్యామ్, తిరుపతి మాట్ల. కమల్ ఇస్లావత్ ఈ చిత్రానికి పాటలు అందించారు. ఈ చిత్రం వనములను సంరక్షించుకునే నేపథ్యంలో తెలంగాణలోని జగిత్యాల జిల్లాలోని గుట్రాజుపల్లి ,సారంగాపూర్ అడవి ,మల్లంపేట ,జగిత్యాల పలుచోట్ల చిత్రీకరించడం జరిగింది. ఇప్పటికే తెలంగాణ మట్టివాసన నేపథ్యంలో వచ్చిన బలగం, పొట్టేల్ వంటి చిత్రాలు లాగా ఈ చిత్రం కూడా మంచి విజయం సాధిస్తుందని చిత్ర యూనిట్ ఎంతో బలంగా నమ్ముతున్నారు. ఈ చిత్రం షూటింగ్ పాటలను పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా యూట్యూబ్ మీడియా మిత్రులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో కొండగట్టు బృందావన్ రిసార్ట్ లో ఈ చిత్ర పోస్టర్ లాంచ్ ఘనంగా చేయడం జరిగింది. ముఖ్యంగా మై విలేజ్ షో శ్రీకాంత్, చందు, ధూమ్ ధాం ఛానల్ రాజు, యూట్యూబ్ స్టార్ టోనీ క్విక్, అక్షిత్ మార్వెల్, వెంకట్ జోడు, బబ్లూ, శివ వేల్పుల, అంతడుపుల నాగరాజు, రేంజరాళ్ల రాజేష్, బాలు కాయత్, డైరెక్టర్ హరి చరణ్, యమున తారక్, సింగర్ శిరీష, నాగలక్ష్మి, గడ్డం రమేష్.హరీష్ పటేల్, సౌజన్య, ప్రొడ్యూసర్ గుగ్గిళ్ళ శివప్రసాద్, మౌనిక డింపుల్, జి ల్ బాబు సినిమా అటోగ్రార్, మదీన్ ఎస్ కె, కమల్ ఇస్లావత్ తదితరులు పోస్టర్ లంచ్ కార్యక్రమాలకు హాజరై చిత్ర యూనిట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హరిహర వీరమల్లు ట్రైలర్ రిలీజ్ కోసం బిగ్ ప్లాన్..

పవన్ కళ్యాణ్ నటిస్తున్న మొట్టమొదటి పాన్ ఇండియా మూవీ 'హరి హర వీరమల్లు'. ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. పవన్ పొలిటికల్ లైఫ్ కారణంగా పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. వాయిదా విషయంలో ఇప్పటికే రికార్డు కూడా కొట్టింది ఈ మూవీ. తాజాగా ఈ సినిమా షూటింగ్‌పై చిత్ర యూనిట్ ఓ అప్‌డేట్ ఇచ్చింది. ఎప్పటి నుంచో ఎదురు లిత్స్ మూవీ షూటింగ్ ఎట్టకేలకు పూర్తయిందని ప్రకటించింది. రీసెంట్‌గానే ఈ సినిమా షూటింగ్ ని ఫినిష్ చేసేశారు. దీంతో మొత్తానికి నిరీక్షణకు తెరపడిందని మెగా అభిమానులు ఫుల్ ఖుషి అవుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీకి జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. షూటింగ్ చివరి దశకు చేరుకుంది. రెండు భాగాలుగా ఈ భారీ బడ్జెట్చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తొలి భాగం హరి హర వీరమల్లు పార్ట్ 1 : స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మొదట్లో క్రిష్ దర్శకత్వం వహించగా పలు కారణాలతో ఆయన చిత్రం నుంచి వైదొలిగారు. ఇక ఈ చిత్రాన్ని జూన్12న రిలీజ్ చేయనున్నట్టు అనౌన్స్ చేశారు. దీంతో మూవీ ప్రమోషన్స్ ను షురూ చేయనుంది చిత్ర యూనిట్. తాజాగా మూవీ ట్రైలర్ అనౌన్స్‌మెంట్ పై సోషల్ మీడియాలో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీకి సంబంధించి ఈ నెల 21న చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ పెట్టను న్నట్లు ప్రకటించారు మేకర్స్. ఆ ప్రెస్ మీట్‌లో మూవీ ట్రైలర్ గురించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే టాలీవుడ్‌లో నడుస్తున్న టాక్ ప్రకారం ట్రైలర్‌ను దుబాయిలో ప్రపంచ ప్రఖ్యాత బుర్జ్ ఖలీఫా పై విడుదల చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ విడుదల కానుం డగా.. మూవీ ట్రైలర్ ను దుబాయ్‌లో లాంచ్ చేస్తే మూవీకి మరింత హైప్ వస్తుందని భావిస్తున్నారట.



## సూర్య వెంకీఅట్లూరి కాంబోలో 'సూర్య 46'



విభిన్న చిత్రాలు, పాత్రలతో వివిధ భాషల ప్రేక్షకులకు చేరువయ్యారు తమిళ అగ్ర కథానాయకుడు సూర్య. తెలుగులోనూ ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. తెలుగు, తమిళ భాషల్లో రూపొందనున్న ద్విభాషా చిత్రం కోసం ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరితో సూర్య చేతులు కలిపారు. కేవలం ప్రకటనతోనే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది సూర్య నటిస్తున్న 46వ చిత్రం. అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం.33గా తెరకెక్కనున్న ఈ చిత్రం.. హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ తరంలో అత్యంత ప్రతిభగల దర్శకులలో ఒకరిగా వెంకీఅట్లూరి పేరు తెచ్చుకున్నారు. భావోద్వేగలోతును, వాణిజ్య విలువలను చక్కగా మిళితం చేసే కథకులలో వెంకీ అట్లూరి ఒకరు. సార్/వాతి, లక్కీ భాస్కర్ వంటి అద్భుతమైన సినిమాలతో వరుస ఘన విజయాలను సొంతం చేసుకొని ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు మరో అద్భుతమైన కథతో అలరించడానికి సూర్యతో చేతులు కలిపారు. తెలుగు నాట సూర్యకు ఉండే ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆయన కెరీర్‌ను మలుపుతిప్పిన 'గజిని' సినిమా నుంచి భారీస్థాయిలో అభిమానులను ఏర్పరచుకున్నారు. పాత్రలు, కథల ఎంపికలో వైవిధ్యం చూపించే సూర్య.. ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు కొత్తదనం అందిస్తూనే ఉంటారు. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటున్న తన 46వ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ కావ డానికి సన్నద్ధమవుతున్నారు. ప్రేమలు చిత్రంతో యువతకు చేరువైన యువ సంచలనం మమిత బైజు కథానాయికగా నటిస్తుండటం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ అని చెప్పవచ్చు. ఈ చిత్రంతో రవీనా టాండన్ తెలుగు సినిమాల్లోకి పునఃప్రవేశం చేస్తున్నారు. సీనియర్ నటి రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల సార్, లక్కీ భాస్కర్, అమరన్, వీర ధీర సూరన్ చిత్రాలకు ఆకట్టుకునే సంగీతాన్ని అందించి విలక్షణమైన సంగీత దర్శకుడిగా తనదైన ముద్ర వేశారు జి.వి. ప్రకాష్ కుమార్. ఇప్పుడు వెంకీ అట్లూరితో మరోసారి కలిసి పనిచేస్తున్నారు. వెంకీ అట్లూరి గత చిత్రాలు సార్, లక్కీ భాస్కర్ విజయాల్లో జి.వి. ప్రకాష్ సంగీతం కూడా కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. రాబోయే సూర్య చిత్రంలో భావోద్వేగం, మాస్ అప్పీల్‌ను మిళితం చేసే సౌండ్‌ట్రాక్‌తో ఆ ట్రెండ్‌ను కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నారు.

## విజయ్ సేతుపతి హీరోగా 'ఏస్' ట్రైలర్

వెర్సటైల్ యాక్టర్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా 'ఏస్' అనే చిత్రం మే 23న ఆడియెన్స్ ముందుకు రానుంది. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7CS ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై తెరకెక్కించారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడిగా రుక్మిణి వసంత్ నటించారు. ఈ



చిత్రాన్ని మే23న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో తెలుగు హక్కుల్ని శ్రీ పద్మిణి సినిమాస్ దక్కించుకుంది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ 'ఏస్' సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయబోతున్నారు. మే 23న రిలీజ్ కాబోతోన్న ఈ మూవీ ట్రైలర్‌ను కాసేపటి క్రితమే సోషల్ మీడియాలో వదిలారు. 'ఏస్' ట్రైలర్‌లో.. 'నా పేరు బోల్ట్ కాశీ' అంటూ హీరో తనని తాను పరిచయం చేసుకోవడం.. ఆ పేరు ఏంటి? అలా ఉందేంటి? అంటూ యోగిబాబు కామెడీ చేయడం, హీరో హీరోయిన్ల పరిచయం, మలేసియాలో జరిగే ఇల్లీగల్ కార్యకలాపాలు, చేజింగ్ సీన్స్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ అదిరిపోయాయి. జూదం అనేది ఉప్పెనలాంటిది.. క్లైమాక్స్ గుర్తుంది కదా అంటూ యోగి బాబు చెప్పే కామెడీ డైలాగ్ బాగుంది. హీరో వేసే ప్లాన్ ఏంటి? అసలు దేని కోసం పోరాటం చేస్తున్నాడు? అనే ఆసక్తిని రేకెత్తించేలా ట్రైలర్‌ను కట్ చేశారు.

## 'జూనియర్' వెరీ ఎమోషన్ టచ్చింగ్ స్టోరీ-దేవిశ్రీ ప్రసాద్

కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతున్న మూవీ 'జూనియర్'. వారాహి చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్న ఈ చిత్రం ఒక లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రాధా కృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. ఈ చిత్రంలో టాప్ హీరోయిన్ శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. మేకర్స్ ఇటీవల ప్రకటించిన ప్రకారం ఈ సినిమా జూన్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల



కానుంది. తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా మ్యూజికల్ జర్నీని ప్రారంభిస్తూ ఫస్ట్ సింగిల్ 'లెట్స్ లివ్ దిస్ మోమెంట్' ను విడుదల చేశారు. టైటిల్ లో చెప్పినట్టే, ఎనర్జిటిక్, సెలబ్రేషన్ స్పిరిట్‌తో నిండిపోయింది. జీవితం, ప్రేమ, సంగీతం %-% అన్నిటినీ కలిపే ఫీలింగ్ తో, రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఎనర్జీ ఈ పాటను మరింత రిచ్ గా కంపోజ్ చేశారు. డీఎస్పీ హై ఎనర్జీతో, ఫుట్ టాపింగ్ బీట్‌లతో పాటను కంపోజ్ చేశారు. ఎలక్ట్రానిక్ మ్యూజిక్‌తో బ్లెండ్ అయిన ఈ ట్యూన్‌లో యువతను ఆకట్టుకునే విబ్రెన్సీ ఉంది. జస్ప్రీత్ జాజ్ వాయిస్ ఈ పాటకి శక్తినిచ్చింది. శ్రీమణి రాసిన సాహిత్యం ఎమోషన కలిగించేలా ఉంది. విజువల్‌గా ఈ పాటలో కిరీటి, శ్రీలీల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కిరీటి గ్రేస్‌ఫుల్ డాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటున్నారు. కొరియోగ్రాఫర్ విజయ్ పోలాకి రూపొందించిన కొరియోగ్రఫీ అదిరిపోయింది. కలర్‌ఫుల్ సెట్స్‌పై గ్రాండ్‌గా చిత్రీకరించిన ఈ పాట విజువల్ గా కూడా అద్భుతంగా కనిపిస్తుంది. ఈ సినిమాతో జెనీలియా మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నారు. అలాగే కన్నడ సినిమా ఐకాన్, క్రేజీ స్టార్ డాక్టర్ రవిచంద్రన్ ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అన్ని విభాగాల్లోనూ ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంటిల్ కుమార్ సినిమాకు విజువల్ గ్రాండియర్ అందించగా, రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ప్రొడక్షన్ డిజైన్ కోసం రవీందర్, యాక్షన్ కోసం ఇండియా టాప్ స్టంట్ కొరియోగ్రాఫర్ పీటర్ హైన్ పని చేశారు.



## భైరవంలో చేసిన గజపతి వర్మ లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు చేయలేదు

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తుతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గాడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. అలాగే మే 20 మంచు మనోజ్ బర్త్ డే. ఈ నేపథ్యంలో మనోజ్ మంచు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

భైరవం జర్నీ ఎలా స్టార్ట్ అయింది?

ఒక సినిమా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ గారు కలిశారు. డైరెక్టర్ విజయ్ నన్ను కలవాలని అనుకుంటున్నారని చెప్పారు. అలా ఫోన్ నెంబర్ ఇవ్వడం జరిగింది. విజయ్ గారు ఈ కథ గురించి చెప్పారు. నాకు చాలా నచ్చింది. ఇమ్మీడియట్ గా ఓకే చేశాను. ఇది చాలా మంచి యాక్షన్ డ్రామా.

ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?

– గజపతి వర్మ లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. చాలా ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ క్యారెక్టర్. భైరవం తప్పకుండా నా కెరియర్ లో చాలా ప్రత్యేకంగా నిలుస్తుంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చాలా ఎమోషన్ అయ్యారు కదా?

తొమ్మిదేళ్లయింది సినిమాలకి దూరమై. కొన్ని కారణాల వల్ల బ్రేక్ తీసుకున్నాను. ఇప్పుడు మళ్లీ సినిమాతో ప్రేక్షకులు ముందుకు రావడం వెరీ ఎమోషనల్ మూమెంట్.

ఇందులో మీ ముగ్గురికి స్క్రీన్ టైం ఎలా ఉండబోతుంది ?

ఇందులో ప్రతి క్యారెక్టర్ కి ఇంపార్టెన్స్ ఉంటుంది. ఎవరి స్క్రీన్ స్పేస్ వారిదే, ప్రతి ఒక్కరూ ఫెంటాస్టిక్ గా పెర్ఫార్మ్ చేశారు. డైరెక్టర్ ప్రతి క్యారెక్టర్ అద్భుతంగా రాశారు. చాలా స్ట్రాంగ్‌గా ఉంటాయి.

సాయి నాకు తమ్ముడు లానే వాడు. రోహిత్ నాకు మంచి ఫ్రెండ్. ఈ సినిమా వలన మీ ముగ్గురు ఎక్కువ టైం స్పెండ్ చేసాము. కాబట్టి మా మధ్య బాండింగ్ మరింత పెరిగింది. నా పర్సనల్ లైఫ్ లో ఎన్ని ప్రాబ్లమ్స్ ఉన్నా షూటింగ్ కి ఇబ్బంది కలగకుండా జెట్ స్పీడ్ లో చేసుకుంటూ వెళ్ళాం. ఇది కూడా రోహిత్ గారు నుంచి ఇన్స్పిరేషన్ గా వచ్చింది. ఇందులో సాంగ్ చేస్తున్న సమయంలో ఆయన కుటుంబంలో ఒక విషాదం చోటుచేసుకుంది. ఆయన ఆ బాధలోనే షూటింగుకి ఎక్కడ ఇబ్బంది కలగకుండా పాటని ఫినిష్ చేశారు. రియల్లీ హాట్సాఫ్. డైరెక్టర్ విజయ్ గారు కూడా మాకు చాలా సపోర్ట్ చేశారు. ఆయన ఒక ఫ్యామిలీ మెంబర్ లా అయిపోయారు.

నాన్న నుంచి మీరు ఏం నేర్చుకున్నారు?

నమ్మినోళ్ళని బాగా చూసుకోవడం, పదిమందికి హెల్ప్ చేయడం. ఆయన కష్టపడుతూ పైకి వచ్చారు. ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. నిజాయితీగా ఉండడం ఆయన దగ్గరే చూసి నేర్చుకున్నాను. నాకు మా ఫాదరే హీరో.

మీరు మంచిగా బిర్యాని వండుతారని అతిథి శంకర చెప్పారు?

హాస్టల్లో ఉండే వాళ్ళం కాబట్టి వంట చేయడం అలవాటు. అలా సెట్స్‌లో ఉండేటప్పుడు కూడా కొంచెం సమయం దొరికితే వంట చేయడం మొదలు పెట్టే వాళ్ళం. అలాగే రోహిత్ కూడా చాలా మంచి వంట చేస్తారు.

మీరు సోలోగా ఎప్పుడు వస్తున్నారు?

అహం బ్రహ్మాస్మి సోలోగా వద్దామని చేసుకున్న కథ. అయితే అది కొన్ని కారణాల వల్ల కుదరలేదు. ఐతే దేవుడు ఇలా ప్లాన్ చేశాడు. భైరవం మిరాయి ఇవన్నీ కూడా దేవుడు ప్లాన్ చేసిన సినిమాలే అనుకుంటున్నాను.

డైరెక్టర్ విజయ్ కనకమెడల గురించి ?

విజయ్ తెలుగు ఆడియన్స్ పల్స్ మీద చాలా మంచి గ్రిప్ ఉంది. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఈ సినిమాని ప్రజెంట్ చేశారు. గరుడన్ సినిమా చూసిన వాళ్లు కూడా ఈ సినిమా చూస్తే చాలా సర్ప్రైజ్ అవుతారు. తన మీద చాలా గౌరవం పెరిగింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044